APTEL 2009/31957

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | బుధవారం, 05 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 66 | పేజీలు 12 | వెల : 5/-


## యధావిధిగా జెఎన్‌టియూ ఫార్మసీ పరీక్షలు

హైదరాబాద్: ఫీజు రియింబర్స్‌మెంట్ నిధుల కోసం ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు చేపట్టిన బంద్ నేపథ్యంలో హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీ కీలక ప్రకటన చేసింది. మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సిన బీ ఫార్మసీ ఫస్టియర్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని వీసీ కే వెంకటేశ్వర్ రావు ప్రకటిం చారు. ఉదయం ప్రారంభం కావాల్సిన ఎగ్జామ్స్ కొనసాగు తున్నాయని తెలిపారు. తదుపరి ఎగ్జామ్స్ కూడా నిర్వహిస్తా మన్నారు. రూ. 10వేల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ఉండగా, ప్రస్తుతం రూ 5 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.

## 'సిగాచీ' దర్యాప్తు పురోగతిపై నివేదికివ్వండి



హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలుడులో 54 మంది మృతి చెందిన సంఘటనపై దర్యాప్తు పురోగతి నివేదిక సమర్పించాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా అరెస్టులు జరిగాయా... లేదా... అని ప్రశ్నించింది. నిపుణుల కమిటీ నివేదికలో పేర్కొన్న అంశాలనూ వివరించాలంది. ఇప్పటివరకు మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రకటించినట్లుగా ఒక్కొక్కరికి ఎంత పరిహారం అందించారన్న దానిపై జాబితా సమర్పించాలని ఆదేశించింది. సిగాచీ యాజమాన్యాన్ని కౌంటరు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందగా, 8 మంది కనిపించలేదని, 28 మంది తీవ్రంగా గాయపడ్డారని వారికి పరిహారం అందించడంలో, దర్యాప్తులో జాప్యం జరుగుతోందని, దర్యాప్తును సిట్‌కు అప్పగించాలని కోరుతూ హైదరాబాద్‌కు చెందిన కె. బాబూరావు హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది.



## మంచి చేసినందుకే మానవతామూర్తి హత్య..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో కోల్ ఇండియాలో ఉద్యోగం చేస్తూ జీవితంలో స్థిరపడే అవకాశాలు ఉన్న అవేమీ లెక్కచేయకుండా దిక్కుమొక్కు లేని కోల్ బెల్ట్ బీద బిక్కు జనాలకి అండగా నిలబడినందుకు 4.11.1984లో దుండగుల చేతిలో హత్యకు గురైయ్యారు వి.టి. అబ్రహం సార్ అని ఏ.ఐ.టి.యు.సి నాయకులు సలేంద్ర సత్యనారాయణ, భీమనాధుని సుదర్శన్ అన్నారు. సింగరేణిలో మృతి చెందిన కార్మికుల కుటుంబ పరిస్థితి పై అధ్యయనం చేసి వితంతు మహిళలకు ఉపాధి అవకాశాలను అందించిన మహనీయుల వీటి అబ్రహం 41వ వర్ధంతి సందర్భంగా సిపిఐ, ఎఐటీయుసి నాయకులు అధ్వర్యంలో మంగళవారం అబ్రహం సార్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు సలేంద్ర సత్యనారాయణ,

-మిగతా 2లో

## తెలంగాణలో మరో రెండు బస్సు ప్రమాదాలు

### 15 మందికి గాయాలు

**రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుప్రమాదాలతో తీవ్ర భయాందోళన**

**తిమ్మాపూర్ మండలం రేణిగుంట బ్రిడ్జ్ వద్ద ఆర్టీసి బస్సు ప్రమాదం**

**వేములపల్లి మండలంలో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ట్రాక్టర్‌ను ఢీ!**

**(ప్రత్యేకప్రతినిధినీలగిరివార్త)** తెలంగాణలో ఆర్టీసీబస్సుప్రమాదాలు తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్న నేపథ్యం. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం ,మిర్జాగూడ గేటు సమీపంలో సోమవారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన మరవకముందే రాష్ట్రంలో మరో రెండు బస్సులు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.



తిమ్మాపూర్ మండలం రేణిగుంట బ్రిడ్జ్ వద్ద ఆర్టీసి బస్సు ప్రమాదం

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట బ్రిడ్జ్ వద్ద ఆర్టీసి బస్సు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలయిన విశయం ఆందోళనకు గురిచేసింది సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. వేములపల్లి మండలం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ట్రాక్టర్‌ను ఢీ! ఇక, నల్లగొండ జిల్లా, వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడెం వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ట్రాక్టర్‌ను ఢీకొట్టడంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న నలుగురు కూలీలకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.



## హైడ్రా బుల్డోజర్‌ను అడ్డుకునేది కారు మాత్రమే

### భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్ నవంబర్4(నీలగిరివార్త):** పదేళ్ల కేసీఆర్ అభివృద్ధి పాలన బాగుందో.. రెండేళ్ల రేవంత్ విధ్వంస పరిపాలన బాగుం దో.. బాగా ఆలోచించి 11వ తేదీన తీర్పు చెప్పాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఇది ఆషామాషీ పోటీ కాదని.. హైడ్రా బుల్డోజర్‌ను అడ్డుకునేది కారు మాత్రమేనని పేర్కొన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధి సోమాజి గూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత తరఫున మంగళవారం నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమంలో కేసీఆర్‌తో పోటీపడే పరిస్థితి రేవంత్‌రెడ్డికి లేదని.. అరచేతిలో స్వర్గం చూపి.. సబ్బండ వర్గాలను మోసం చేశారని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు బకాయిపడటంతో కళాశాలలు బంద్ చేశారన్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని నేడు రేవంత్‌రెడ్డి తుంగలో తొక్కారని విమర్శించారు. బకాయిలు అడిగిన కళాశాలలపై విజిలెన్స్ దాడులు చేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే 2 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పి యువత.. అందరితో కాంగ్రెస్ కు ఓట్లు వేయించారని.. ఈరోజు వాళ్లే ఈనియో జకవర్గంలో అధికారపార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగు లకు కొత్త పీఆర్‌సీ, డీఏ ఇస్తామని చెప్పి.. వాళ్లను పక్కన పెట్టారన్నారు. ఎల్లారెడ్డిగూడ, సోమాజిగూడ, శ్రీనగర్‌కాలనీలలో విశ్రాంత ఉద్యోగులు ఎక్కువ మంది ఉన్నారని, వారి పదవీ విరమణ ప్రయోజనాలు రెండేళ్లుగా బకాయిలున్నాయన్నారు. ఉద్యోగ పత్రాలు ఇస్తూ తల్లిదండ్రులను చూసుకోకపోతే జీతంలో కోత పెడతానని సీఎం నీతి వాక్యాలు చెబుతున్నారన్నారు. కాబట్టి ఆయన జీతంలో కోతపెట్టాలన్నారు. జూబ్లీహిల్స్‌లో నిష్పక్షపాతంగా కొట్లాడి గెలవలేనని తెలుసుకున్న రేవంత్ దొంగ ఓట్లు వేయించే పనిలో ఉన్నారని ఆరోపించారు. అమ్మలాగా అన్నివర్గాలను కడుపులో పెట్టుకుని చూసుకునే

2లో..

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

**షెడ్యూల్ ప్రకటించిన స్పీకర్ ఈనెల6 నుంచి వరుసగా విచారణలకు సిద్ధం**



**హైదరాబాద్ నవంబర్4(నీలగిరివార్త):** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఇచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన

2లో..



## అయ్యో బిడ్డలు తల్లడిల్లిపోతున్న తాండూరు



**ఒకే గ్రామానికి చెందిన ప్రయాణీకులు 14 మంది మృతుల అంతిమయాత్ర**

**ఒకే కుటుంబంలో అక్కాచెల్లెళ్లు ముగ్గురి మృతితో కడుపుకోత**

**నిన్న జరిగిన ప్రమాద సంఘటన నుండి తేరుకోని గ్రామస్థులు**

2లో..

## ముఖ్యమంత్రి గారూ కరుణించండి

## 13 వేలమంది రిటైర్ ఉద్యోగుల మొర

**నవంబర్ 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమం**

**రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన కమిటీ చైర్మన్ కందుకూరి దేవదాసు**

**ఉద్యోగ,ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఓట్లతోనే అధికారంలోకి వచ్చింది**

02

## వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

### 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం

### అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్4(నీలగిరివార్త):** దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు



కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు.



## తెలంగాణ ఉన్నత విద్యామండలి ముట్టడి.. ఉద్రిక్తత

**మెంట్ బకాయిల కోసం బీసీ విద్యార్థి సంఘాల ముట్టడి విద్యార్థులు పోలీసుల మధ్య తోపులాట.ఉద్రిక్తత పరిస్థితి**

**ఇప్పటికే విద్యా సంస్థల బంద్! మరో వైపు విద్యార్థి సంఘాల ఆందోళన**

**రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల నిరసనలు ఉధృతమని హెచ్చరిక**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**
ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్ చేస్తూ ఇప్పటికే విద్యా సంస్థల బంద్ కొనసాగుతుండగా మరోవైపు విద్యార్థి సంఘాలు ఆందోళనలకు దిగుతున్నాయి. మంగళవారం బీసీ విద్యార్థి సంఘాలు తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముట్టడించాయి. బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యామండలి కార్యాలయాన్ని ముట్టడించి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించగాపోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, పోలీసులకు తోపులాట సాగింది. ఈ సందర్భంగా కొంత

2లో..

# 13 వేలమంది రిటైర్ ఉద్యోగులమొర

**ఉద్యోగ,ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఓట్లతోనే అధికారంలోకి వచ్చింది**
**నవంబర్ 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమం**
**రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన కమిటీ చైర్మన్ కందుకూరి దేవదాసు**
**ఉద్యోగ,ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఓట్లతోనే అధికారంలోకి వచ్చింది**



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో తమకు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోడంతో రిటైర్ ఉద్యోగులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

మార్చి 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు దాదాపు 14 వేల మంది ఉద్యోగులు రిటైర్ అవ్వగా వీరిలో కేవలం వెయ్యి మందికి మాత్రమే హైకోర్టు ఉత్తర్వుల ద్వారా వ్యక్తిగత ప్రయత్నాల ద్వారా బకాయిలు అందాయి. మిగిలిన 13 వేల మందికి ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉందని రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు, రిటైర్ ఉపాధ్యాయుడు కందుకూరి దేవదాసు తెలిపారు. 13 వేల మందికి ఒక్కొక్కరికి వారి సర్వీస్ హోదాను బట్టి వారు సర్వీసులో జీపీఎఫ్‌లో చేసిన పొదుపులను బట్టి ఒక్కొక్కరికి 35 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు రిటైర్మెంట్ బకాయిలు రావాల్సి ఉందని చెప్పారు.

యావరేజ్‌గా 50 లక్షల రూపాయల చొప్పున లెక్కించినా రూ.6500 కోట్లు ప్రభుత్వం రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ టీజీఈజేఏసీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, మిగతా ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారు. రూ.16 వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుందని తప్పుడు లెక్కలు చెప్తున్నారు. వాళ్లు ఎలా లెక్క వేసినా రూ.16 వేల కోట్లు అవ్వదు. ఇది ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించడమే కాకుండా రిటైర్ అయిన పెన్షనర్లను బాధించడం తప్ప వేరేది కాదు.కానీ ప్రభుత్వానికి రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలనే ఉద్దేశంలో కనబడడం లేదు. రిటైర్ అయిన వాళ్లే కదా వీళ్లతో పనేముంది? వీరికి ఎందుకు చెల్లించాలనే ఉద్దేశంతో ఉన్నట్లుగా భావించాల్సి ఉంటుంది. ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందనే విషయం మరవకూడదు. మాకు బకాయిలు రాకపోవడంతో పిల్లల పెళ్లిళ్లు చేయలేక, ఇండ్ల నిర్మాణానికి తీసుకొచ్చిన అప్పులు చెల్లించలేక, బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేక, పిల్లల ఉన్నత చదువులకు తెచ్చిన విద్యా రుణాల ఈఎంఐలు చెల్లించలేక ఇలా అనేక రకాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రిటైర్‌మెంట్ బకాయిలు రాకపోవడంతో మానసిక ఆవేదనతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 26 మంది రిటైర్మెంట్ ఉద్యోగులు మరణించారు.ఇంకా ఎంతమంది పెన్షనర్లు చనిపోతే రిటైర్మెంట్ బకాయిలు చెల్లిస్తారు ముఖ్యమంత్రి గారు..? పెన్షనర్ల చావులకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది. ముఖ్యమంత్రి గారు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా నెరవేర్చారా..? ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోండి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామన్నారు. పెండింగ్ డీఏలన్నింటిని వెంటనే విడుదల చేస్తామని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు నగదు రహిత హెల్త్ కార్డులు కార్పొరేట్ హాస్పిటల్లో అమలు అయ్యే విధంగా విడుదల చేస్తామన్నారు. ఈ హామీలన్నీ అమలు చేశారా..? పెన్షనర్లకు రిటైర్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం న్యాయమా..?

ఇటికైనా మానవతా దృక్పథంతో ఆలోచించి రిటైర్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నాం. మా జీపీఎఫ్ నిధులు కూడా వాడుకొని ప్రభుత్వము మాకు ఇవ్వకపోవడం ఎంతవరకు ఎంతవరకు సమంజసం? మా డబ్బులు మాకు ఇవ్వకుండా ఈ విధంగా పెన్షనర్లను వేధించడం సరైన విధానం కాదు. మార్చి 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులు దాదాపుగా 30 నుంచి 40 సంవత్సరాల ప్రభుత్వ సర్వీసు చేసి ప్రజలకు సేవలు అందించారు.మా సమస్యల్ని ఉద్యోగ సంఘాల నాయకులు కూడా పట్టించకోవడం లేదు.ప్రభుత్వానికి కొంతమంది నాయకులు వత్తాసు పలుకుతున్నారు.ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా మాకు న్యాయంగా రావాల్సిన రిటైర్మెంట్ బకాయిలన్నింటిని ఒకేసారి చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రిటైర్మెంట్లు ప్రారంభమై 19 నెలలు గడచినా ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ఉద్యోగుల బకాయిల సాధన కమిటీని అన్ని జిల్లాలలో ఇప్పటికే పోరాటాలు చేస్తున్నాం. త్వరలో రాష్ట్ర కమిటీని ఎన్నుకుంటాం. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 17వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమం బాధిత కుటుంబాలతో చేపట్టబోతున్నాం. సీఎం రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో ఆలోచించి నవంబర్ 15వ తేదీలోగా రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని విన్నవిస్తున్నాం. 13 వేల మంది కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆశతో ఎదురుచూస్తున్నాం..” అని రిటైర్‌మెంట్ ఉద్యోగుల ఆవేదనను తన మాటల్లో చెప్పుకొచ్చారు రిటైర్డ్ ఉపాధ్యాయులు కందుకూరి దేవదాసు.

## తెలంగాణ ఉన్నత విద్యామండలి ముట్టడి.. ఉద్రిక్తత

› మొదటి పేజీ తరువాయి

ఉద్రిక్తత నెలకొంది. దీంతో విద్యార్థులు విద్యామండలి కార్యాలయం ఎదురుగా బైఠాయించి నిరసనకు దిగారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఈ నిరసనలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వరి బోనస్, రైతు బంధు బకాయిలు, రుణమాఫీ బకాయిలు, ఆరోగ్య శ్రీ బకాయిలు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాల బకాయిలతో ఇబ్బంది పెడుతుందన్నారు. చివరకు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ.11వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వమే ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం మంత్రులతో ఓ సబ్ కమిటీ వేసిందని దసరాకు, దీపావళికి విడతల వారిగా చెల్లిస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. దీంతో కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఇబ్బందుల్లో పడ్డాయని, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు అడిగితే తనిఖీల పేరుతోవారిని బెదిరిస్తుందని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల నిరసనలు ఉదృతమవుతాయని హెచ్చరించారు.

## హైడ్రా బుల్డోజర్‌ను అడ్డుకునేది కారు మాత్రమే

› మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ లాంటి నగరాన్ని భారత రాష్ట్ర సమితి పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేసిందని.. అందుకే 2023లో నగరంలో భారత రాష్ట్ర సమితి సత్తా చూపిందని ఇప్పుడూ అదే పునరావృతం కావాలన్నారు. ‘మీ ఇంటి ఆడపడుచుని.. ఆదరించి ఆశీర్వదించండి’ అంటూ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత అభ్యర్థించారు. సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు రమణ, నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

› మొదటి పేజీ తరువాయి

పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసింది. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు నెలల్లోగా విచారించి నిర్ణయం వెల్లడించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జూలై 31న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యే విచారణను పూర్తిచేసిన స్పీకర్.. తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది.. 13న పోచారం, ఆరికెపూడి గాంధీల పిటిషన్లపై మరోసారి విచారణ నిర్వహిస్తారు. కాగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు గత నెల 31న ముగిసిన విషయం తెలిసిందే. దీంతో నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు మరో రెండు నెలల గడువు ఇవ్వాలని శాసనసభ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టును కోరింది. నలుగురు ఎమ్మెల్యేల విచారణ మాత్రమే పూర్తయిందని.. అంతర్జాతీయ సదస్సులు ఉండటంతో గడువు సరిపోలేదని దేశ అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది. 6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు విచారించనున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.



## అయ్యో బిడ్డలు తల్లడిల్లిపోతున్న తాండూరు

**ఒకే గ్రామానికి చెందిన ప్రయాణీకులు 14 మంది మృతుల అంతిమయాత్ర**
**ఒకే కుటుంబంలో అక్కాచెల్లెళ్లు ముగ్గురి మృతితో కడుపుకోత**
**నిన్న జరిగిన ప్రమాద సంఘరన నుండి తేరుకొని గ్రామస్థులు**



చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఎన్నో కుటుంబాలకు శోక సంద్రాన్ని మిగిల్చింది. అందులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి చెందడంతో

ఆ తల్లిదండ్రులకు తీరని శోకం ఏర్పడింది. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న ముగ్గురు కూతుళ్లను బాగా చదివించి, ఉద్యోగాలు చేసి, అత్తింటికి పంపించి వారి సంతోషాన్ని చూడాల్సిన తల్లిదండ్రులు కూతుళ్ల మృతదేహాలు చూసి కన్నీరు మున్నీరవుతున్నారు. బంధువుల పెళ్లి ఉండటంతో తాండూరుకు వచ్చిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు తిరిగి హైదరాబాద్ కు వెళ్తుండగా మృతి చెందారు. చిన్నప్పటి నుంచి కలిసి పెరిగిన అక్కాచెల్లెళ్లు చివరకు అంతిమ యాత్రలోనూ కలిసే ఉన్నారని తల్లిదండ్రులు రోధిస్తున్నారు. భారీగా వర్షం కురుస్తున్న బంధువులు, గ్రామస్తులు కన్నీళ్లతో వారికి వీడ్కోలు పలికారు. వీటికి సంబంధించిన దృశ్యాలు చూసి ప్రతీ ఒక్కరిని కంటతడి తెప్పిస్తున్నాయి.అయ్యో మా బిడ్డలు అంటూ తల్లిదండ్రులు తల్లిడిల్లిపోతున్నారు. లారీ డ్రైవర్ చేసిన ఓ చిన్న తప్పిదం తల్లిదండ్రులకు కడుపు కోతను విధించింది. ఈ తల్లిదండ్రులకు నలుగురు కూతుళ్లు కాగా గత నెలనే పెద్ద కూతురికి వివాహం జరిగింది. లేకపోయి ఉంటే ఆ కూతురు కూడా ఈ ప్రమాదంలో చనిపోయి ఉండేదేమోనని అంటున్నారు. ఈ ముగ్గురు అక్కాచెల్లెళ్లు కోఠిలోని ఉమెన్స్ కాలేజీలో చదువుతున్నారు చదువు పూర్తి అయిన తర్వాత ఉద్యోగంలో చేరి తల్లిదండ్రులను బాగా చూసుకుంటామని చెప్పేవారని ఆ తల్లి గుర్తు తెచ్చుకుంటూ ఏడుస్తోంది. ఆ తల్లికి దేవుడు విధించిన శిక్షను ఎవరూ కూడా తీర్చలేనిది. ముగ్గురు కూతుళ్ల మృతితో ఆ తల్లి గుండెలవిసేలా రోదిస్తోంది.ఆ తల్లి ఏడుపు చూసిన ప్రతీ ఒక్కరి గుండె తరుక్కుపోతుంది. ఈ హృదయ విదారక ఘటన అందరిని కంటతడిపిస్తుంది.

**నిన్న జరిగిన ప్రమాద సంఘటన నుండి తేరుకొని గ్రామస్థులు**

సోమవారం ఉదయం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల దగ్గర టిప్పర్ లారీ అతివేగంతో వచ్చి ఆర్టీసీ బస్సుపై దూసుకెళ్లడంతో 24 మంది మృతి చెందారు. లారీ, బస్సు డ్రైవర్‌తో పాటు మహిళలు, పిల్లలు చనిపోయారు. అయితే లారీలో కంకర అధికంగా ఉండటంతో పాటు డ్రైవర్ అతివేగంతో తీసుకెళ్తున్నాడు. అలాగే బస్సులో కూడా ఎక్కువ మంది ప్రయాణికులు ఉండటంతో ప్రమాద తీవ్రత అధికమైంది.ఈ ప్రమాద సమయం లో బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నారు. 24 మంది మృతి చెందగా మిగతా వారు తీవ్రంగా గాయపడ్డారు.

## మంచి చేసినందుకే మానవతామూర్తి హత్య..






› మొదటి పేజీ తరువాయి

భీమనాధుని సుదర్శన్‌లు మాట్లాడుతు నాలుగు దశాబ్దాల నల్ల నేల ప్రతిఘటనలు, పోరాటాలు, ఆరాటాలును వివరించారు. కేరళలోని పతనంతిట్ట జిల్లా ఐరూర్ గ్రామంలో క్రైస్తవ బ్రాహ్మణ కుటుంబంలో 21-11-1944లో జన్మించిన అబ్రహం హెయిర్ సెకండరీ ఎడ్యుకేషన్ వరకు కేరళలో సాగిందని అన్నారు. అనంతరం జార[illegible]ండ్, ధన్ బాద్ లలో ఉన్నత విద్య పూర్తి చేసి బీహార్ కోల్ మైన్స్ లో అండర్ మేనేజర్ గా కొద్దికాలం విధులు నిర్వహించారని తెలిపారు. అసంఘటిత కార్మికుల పై బొగ్గు కాంట్రాక్టర్లు చేసిని దోపిడీని ప్రశ్నించిన పాపానికి యాజమాన్య మొండి వైఖరిని ఎండగట్టి తన ఉద్యోగానికి రాజీనామా చేసి అక్కడే కార్మిక రంగంలో అబ్రహం క్రియాశీల పాత్ర పోషించారని గుర్తుచేశారు. బీహార్ కోల్ మైన్స్ మాఫియా వల్ల అబ్రహంకు ఎదైనా ప్రమాదం జరుగుతుందని భావించిన అబ్రహం అక్క బావ మందమర్రి పిలుపించుకున్నారు. మందమర్రికి వచ్చిన అబ్రహం సినిమా హాల్ సమీపంలోని సీపీఐ కార్యాలయంలో టైపిస్టుగా చేరి అక్షర జ్ఞానం లేని కార్మికులకు, సిపిఐ పార్టీ కార్యకలాపాలు, ఏ.ఐ.టి.యు.సి యూనియన్ కోసం విరామం లేకుండా సేవలు అందించారు అని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కరించడం మొదలు కోటపల్లి చెన్నూరు నుండి అటు లక్సెట్ పేట్ ఇటు నేటి కొమరం భీం ఆసిఫాబాద్ వరకు గిరిజన రైతులు రైతు కూలీల సమస్యలు పరిష్కరించడంలో అవసరమైన పోరాటాలు చేయడంలో ముందు నిలిచారు. మందమర్రిలో భూస్వామీ రాక్షసత్వం అయిన గుండాల అరాచకాలతో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. సిపిఐ అనుబంధ విద్యార్థి సంఘం ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మునీర్ సార్ నేతృత్వంలో సలేంద్ర సత్యనారాయణ, సుదర్శన్, బొంద్యలు, దొంతుల రాజన్న, కనకయ్య, పుట్నూరి బాబు వంటి అనేక మంది యువకులు మహిళలకు అండగా నిలిచారు. అదే సమయంలో మొగ్గతొడుగు విప్లవాలు ఆట పాటలతో కార్మికులను ఆకర్షించే ప్రయత్నాలు మొదలయ్యాయి అని అన్నారు. కనీస వేతనాలు వసతులకు నోచుకోని కార్మికులకు వారి కుటుంబాలకు సరైన సదుపాయాలు కల్పించాలని జరిగిన వందలాది పోరాటాలకు అబ్రహం నాయకత్వం వహించారు. ఈ క్రమంలో అబ్రహం మునీర్ లకు ఏర్పడిన గురు శిష్యులు బంధంతో కార్మికుల వెట్టి చాకిరీ, శ్రమ దోపిడీ, కార్మికుల పై దౌర్జన్యం చేసే గుండాల చర్యలకు మరింత బలంతో వ్యతిరేకంగా ప్రతిఘటించారని పేర్కొన్నారు.

ఉపేనల ఉద్యమించిన మందమర్రి ప్రజలు..

మహిళల అత్యాచారాలు హత్యలు సర్వసాధారణంగా మారిన నేపథ్యంలో భూస్వామిని ఎదిరించి అయిన గుండెలకు దేహశుద్ధి చేసే అబ్రహం, మునీర్ సహా యువకులకు కార్మికులు కార్మిక ప్రాంత ప్రజల బ్రహ్మరథం పట్టారు. జనవరి 5. 1979లో కేకే 1 సి.ఎస్.పి లోడింగ్ కంట వద్ద అసంఘటిత కార్మికుల పై దౌర్జన్యం చేస్తూ డబ్బులు లేకుంటున్న గుండాలు ప్రణాళికతో అబ్రహం పై దాడి చేశారు. గుండాల నుండి అబ్రహం ను కాపాడే క్రమంలో గుండాలను ఎదిరించి మునీర్ సైతం గాయపడ్డారు. యువకులు, కార్మికులు గుండాల పై తిరగబడటం గాయపడిన తమ ప్రియతమా నేతలను ఆసుపత్రికి తరలించారు. దాడిని నిరసిస్తూ మరసటి రోజు కేకే 5 గని కార్మికులు, బంగ్లాస్, పాలచెట్టు మీదిగా నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా వెళ్ళిన క్రమంలో పెద్దసంఖ్యలో కార్మిక వాడల ప్రజలు పొగై స్థానిక భూస్వామికి చెందిన సినిమ హాల్ కు నిప్పు పెట్టడం అటుపిమ్మట సమీపంలో కల్లు దుకాణాన్ని అగ్నికి ఆహుతి చేశారు. ఆగ్రహజ్వాలతో దొరల ఘడికి బయల్దేరిన ప్రజలు రామన్ కాలనీ సమీపంలో మరో మద్యం దుకాణాన్నికి నిప్పు పెట్టడం నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పై పొజిషన్ తీసుకొని ఉన్న పోలీసులు జరిపిన కాల్పులలో ఆరుగురు మృతి చెందగా ముప్పై మందికి పైగా తీవ్రంగా గాయపడగా ఈ ఘటన అగ్రగామిగా నిలిచింది.

**అబ్రహం హత్య..**

కార్మిక ప్రాంత ప్రజల నుండి గ్రామీణ ప్రాంతాల ప్రజల వరకు అందరికి అందుబాటులో ఉంటూ సేవలు అందించిన అబ్రహం మునీర్ లంటే భూస్వామికి కంటగింపుగా మారింది. ప్రజల ఆదరణ అభిమానాన్ని పొందిన అబ్రహం ఉంటే తమ ఉద్యమానికి ముప్పుగా భావించిన సికాస ముసుగులో భూస్వామి కిరాయి హంతకులైనా విప్లవకారులు సైతం తమ ఉనికి చాటుకునే లక్ష్యంగా రామన్ కాలనీలోని అబ్రహం నివాసంలో భార్య ఒమన, కూతురు బ్లేసి అబ్రహం, కుమారుడితో భోజనం చేస్తున్న సమయంలో కత్తులు గుడ్డలతో సుపారీ ముఠా హత్య చేసిందని అన్నారు. నేడు అబ్రహం బ్రతికి ఉంటే దేశవ్యాప్తంగా కార్మికుల బ్రతుకులకు భద్రత ఉండేది అని అన్నారు. మంచి చేసినందుకే మానవతామూర్తిని హత్య చేయడం జరిగిందని ప్రతి ఏటా ఆ మహినియుడి జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తమ నేతను పొట్టన పెట్టుకున్న వారు లేకుండా పోయారని తమ నాయకుడు ప్రజల హృదయాలలో మహోన్నత వ్యక్తిగా సజీవంగా ఉన్నారని అన్నారు. అబ్రహం వర్ధంతి సందర్భంగా మందమర్రిలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కమ్యూనిస్ట్ నాయకులు కార్యకర్తలు పాలగొని నివాళులు అర్పించారు. అనంతరం ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి మార్కెట్ కేంద్రంలోని అబ్రహం స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ, భీమనాధుని సుదర్శన్, దాగం మల్లేష్, సోమిశెట్టి రాజేశం, పట్టణ సిపిఐ కార్యదర్శి కామెర దుర్గారాజు, ఇప్పకాయ లింగయ్య, కంది శ్రీనివాస్, పెద్దపెల్లి బానయ్య, ఎగ్గిట్ రాజేశ్వరరావు, ములకలపల్లి వెంకటేశ్వర్లు, జి సుదర్శన్ రెడ్డి, టి టైప్ వేణు, భగత్ సింగ్ నగర్ సమేందర్, రాయబారపు వెంకన్న, రసూల్, పి శర్మ, కల్వల శ్రీనివాస్, పారి పెల్లి సంజీవ్ కుమార్, మర్రి కుమార్, ఆంటోనీ దినేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
బుధవారం
05.11.2025

# కార్తీక మాసం విశిష్టత

(నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):

పండితులు, శాస్త్రవేత్తలు పెద్దలు మన జీవితాలలో అభ్యున్నతి కోసం భక్తి మార్గమును చూపించారు. మన జీవిత గమనంలో సాగిపోయే విధంగా ఏర్పరచిన భక్తి మార్గం సంవత్సరమంతా పాటించే విధంగా ఉంటుంది. అందులో భాగంగా ఆశ్వీ యుజము తదుపరి వచ్చే మాసం కార్తీక ఈ మాసంలో వచ్చే శరదృతువులో జగన్మాతను, జగత్పతయైన శివుని పూజిస్తాం. స్వామి అర్ధనారీశ్వరుడు గదా %×% కృత్తికా నక్షత్రంలో వచ్చే మాసము కార్తీక మాసం. కార్తీకంలో కార్తికేయుని తండ్రి అయిన శివుని పూజిస్తాం. మనము కార్తీకము నెల రోజులు పగలు ఉపవాసం ఉండి రాత్రి భోజనం చేస్తాము. కార్తీక మాసంలో సోమవారాలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. సోమవారం రోజున సాంబశివుడు ఉమతో గడిపే రోజు. శివుని అష్టమూర్తులలో సోముడు ఒక డు. చంద్రుడు తన మామ అయిన దక్షుని శాప మూలంగా సంభవించిన క్షయ అనే జబ్బు నివారించుకొనుటకు పరమశివుని ప్రార్థించగా ప్రత్యక్షమై వరం ఇచ్చాడు. సోమవారము రాహు కేతువులు తప్పించి మిగిలిన ఏడు గ్రహములకు ఏడు వారముల ఆధిపత్యమును పొందిన ప్రకారము, చంద్రుని పేరు నున్న వారము సోమవారము. చంద్రశేఖరుని ప్రార్థించుటకు మంచి రోజు. కార్తీకంలో నమక సమకాలతో శివాలయము లు అన్ని మారు మ్రోగుతుండును. కార్తీక శుద్ధ చవితి నీ నాగుల చవితి అంటారు. నాగభూషణుని భూషణాలైనా నాగులకు పాలు పోసి ప్రార్థించే రోజు. కార్తీక పౌర్ణమి, జ్వాలాతోరణం ముక్కంటి కంటి జ్వాలలకు భస్మమైన కాముని దహనముగా కామేశ్వరుని లీలను తలచు సమయం. కార్తీకంలోనే క్షీరాబ్ధి ద్వాదశి రోజున హర హరి భేదం లేకుండా హరి పాలసముద్రమందు శేష సాయి గా చాతుర్మాసములు శయనించి, మేల్కొనిన రోజు బృంద, హరి లు శాప ప్రతి శాపములతో తులసి సాలగ్రాములుగా మారడం పురాణ గాథ. క్షీరాబ్ధి ద్వాదశి నాడు తులసిని పూజించి తులసి చుట్టూ దీపాలు పెట్టడం ఆచారంగా మారింది. కార్తీక మాసంలో సాలగ్రామ దానం, దీప దానము ముఖ్యంగా మన ఆచారం అంటారు. కార్తీక పురాణమందంతా నారాయణుని గూర్చి చెప్పడం ముఖ్యం. శివ కేశవులకు అభేదమని తెలుసుకున్న ప్రతి ఒక్కరూ ధన్యులు అవుతారు.

డాక్టర్ కర్నాటి లింగయ్య
సెల్. 833 294 72 39.

# ఉస్మాన్‌నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన

సంగారెడ్డి, నవంబర్ 4 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో రూ.7 కోట్ల 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ అధ్యక్షులు పర్స శ్యామ్ రావు శాలువాతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఉస్మాన్‌నగర్‌లో హనుమాన్ ఆలయం నుండి కుర్మా అంజయ్య ఇంటి వరకు సీసీ రోడ్ల పనుల శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజ్‌కుమార్ రెడ్డి, డిప్యూటీ డీఈఈ సత్యనారాయణ, ఇంజనీర్ మౌనిక, సీనియర్ నాయకులు జి. శ్రీనివాస్, ఉమేష్, రవీందర్ రెడ్డి, ప్రేమకుమార్, రాజు, దేవేందర్, ఇంద్ర రెడ్డి, సాగర్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం బ్రాహ్మణ సమాజానికి సేవలందిస్తున్న పోచంపల్లి

పోచంపల్లికి రాష్ట్ర ప్రభుత్వం సముచితస్థానం కల్పించాలి

తెలంగాణ బ్రాహ్మణ సమైక్య రాష్ట్ర శాఖ ఏకగ్రీవతీర్మానం

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

గత 18 సంవత్సరాల నుండి బ్రాహ్మణ సమాజానికి విశేష సేవలు అందిస్తున్న పోచంపల్లి రమణారావు కు సముచిత స్థానం కల్పించాలి. బ్రాహ్మణ పరిషత్తులు రాష్ట్ర కార్యదర్శిగా పలు సంవత్సరాలు బ్రాహ్మణులకై పోరాటం చేసిన రమణారావు ఆ తదుపరి తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసి ప్రస్తుతం తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య అధ్యక్షులుగా బ్రాహ్మణ సమాజం కోసం వివిధ హోదాలలో పనిచేస్తున్న రమణారావు ఒక పర్యాయం భువనగిరి శాసనసభ్యులుగా బ్రాహ్మణ సంఘ సభ్యులు నిలబెట్టినప్పుడు నాలుగో స్థానంలో ఉన్నారు. అలాగే పివి జిల్లాసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేస్తున్నారు. శ్రీ వైష్ణవి చాప్టబుల్ ట్రస్ట్ అధ్యక్షుడిగా కూడా ప్రస్తుతం పనిచేస్తున్నారు శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ నిర్మించాలని సంకల్పంతో రిజిస్ట్రేషన్ కీర్తిశేషులుమంత్రి సునీల్ తో కలిసి శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ నిర్మించటం జరిగింది.అనేకమంది పేద బ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులకు 30 మందికిఉన్నత చదువులకై ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నారు. బ్రాహ్మణ సమాజం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మన పోచంపల్లికి రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా తగిన పదవిని ఇచ్చి గుర్తిస్తేబాగుంటుందని అనేక బ్రాహ్మణ సంఘాల వారు కోరుకుంటున్నారు. ఇంకా ఈనాటి సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనర్సింహా రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు రాష్ట్ర కార్యదర్శి కానాలశ్యాం సుందర్ రావు, రాష్ట్ర కోశాధికారివూరెప్రసాద్ రావు, ఉప కోశాధికారి గూడరాజేశ్వరరావు,గూడజయరాం దేవులపల్లిఅశోక్ కుమార్, మాల్యాల వెంకటేశ్వరరావు, గంప రామ శర్మ, గాదే సీతారామచంద్రరావు, మంత్రి ప్రగడ శ్రీకాంత్ రాష్ట్రమీడియా ఇన్చార్జి. తదితరులు పాల్గొన్నారు.



# మంచి చేసినందుకే మానవతామూర్తి హత్య...









నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి

మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో కోల్ ఇండియాలో ఉద్యోగం చేస్తూ జీవి తంలో స్థిరపడే అవకాశాలు ఉన్న అవేమీ లెక్కచేయకుండా దిక్కుమొక్కు లేని కోల్ బెల్ట్ బీద బిక్కు జనాలకి అండగా నిలబ డినందుకు 4.11.1984లో దుండగుల చేతిలో హత్యకు గురైయ్యారు వి.టి. అబ్ర హం సార్ అని ఏ.ఐ.టి.యు.సి నాయ కులు సలేంద్ర సత్యనారాయణ, భీమనా ధుని సుదర్శన్ అన్నారు. సింగరేణిలో మృతి చెందిన కార్మికుల కుటుంబ పరిస్థితి పై అధ్యయనం చేసి వితంతు మహిళలకు ఉపాధి అవకాశాలను అందించిన మహనీ యుల వీటి అబ్రహం 41వ వర్ధంతి సంద ర్భంగా సిపిఐ, ఎఐటియుసి నాయకులు అధ్వర్యంలో మంగళవారం అబ్రహం సార్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా నాయకులు సలేంద్ర సత్యనారా యణ, భీమనాధుని సుదర్శన్ లు మాట్లా డుతు నాలుగు దశాబ్దాల నల్ల నేల ప్రతిఘ టనలు, పోరాటాలు, ఆరాటాలును వివరిం చారు. కేరళలోని పతనంతిట్ట జిల్లా ఐరూర్ గ్రామంలో క్రైస్తవ బ్రాహ్మణ కుటుంబంలో 21-11-1944లో జన్మించిన అబ్రహం హెయిర్ సెకండరీ ఎడ్యుకేషన్ వరకు కేరళలో సాగిందని అన్నారు. అనంతరం జార?ండ్, ధన్ బాద్ లలో ఉన్నత విద్య పూర్తి చేసి బీహార్ కోల్ మైన్స్ లో అండర్ మేనేజర్ గా కొద్దికాలం విధులు నిర్వహి ంచారని తెలిపారు. అసంఘటిత కార్మికుల పై బొగ్గు కాంట్రాక్టర్లు చేసిని దోపిడీని ప్రశ్నించిన పాపానికి యాజమాన్య మొండి వైఖరిని ఎండగట్టి తన ఉద్యోగానికి రాజీనామా చేసి అక్కడే కార్మిక రంగంలో అబ్రహం క్రియాశీల పాత్ర పోషించారని గుర్తుచేశారు. బీహార్ కోల్ మైన్స్ మాఫియా వల్ల అబ్రహంకు ఎదైనా ప్రమాదం జరుగుతుందని భావించిన అబ్ర హం అక్క బావ మందమర్రి పిలుపిం చుకున్నారు. మందమర్రికి వచ్చిన అబ్రహం సినిమా హాల్ సమీపంలోని సీపీఐ కార్యాలయంలో టైపిస్టుగా చేరి అక్షర జ్ఞానం లేని కార్మికులకు, సిపిఐ పార్టీ కార్యకలాపాలు, ఏ.ఐ.టి.యు.సి యూనియన్ కోసం విరామం లేకుండా సేవలు అందించారు అని అన్నారు. సింగ రేణి కార్మికుల సమస్యల పరిష్కరించడం మొదలు కోటపల్లి చెన్నూరు నుండి అటు లక్షెట్ పేట్ ఇటు నేటి కొమరం భీం ఆసిఫాబాద్ వరకు గిరిజన రైతులు రైతు కూలీల సమస్యలు పరిష్కరించడంలో అవసరమైన పోరాటాలు చేయడంలో ముందు నిలిచారు. మందమర్రిలో భూస్వామీ రాక్షసత్వం అయిన గుండాల అరాచకాలతో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. సిపిఐ అనుబంధ విద్యార్థి సంఘం ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మునీర్ సార్ నేతృత్వంలో సలేంద్ర సత్యనారాయణ, సుదర్శన్, బొంద్యలు, దొంతుల రాజన్న, కనకయ్య, పుట్నూరి బాబు వంటి అనేక మంది యువకులు మహిళలకు అండగా నిలిచారు. అదే సమయంలో మొగ్గతొడుగు విప్లవాలు ఆట పాటలతో కార్మికులను ఆకర్షించే ప్రయ త్నాలు మొదలయ్యాయి అని అన్నారు. కనీస వేతనాలు వసతులకు నోచు కోని కార్మికులకు వారి కుటుం బాలకు సరైన సదుపాయాలు కల్పించాలని జరిగిన వంద లాది పోరాటాలకు అబ్రహం నాయకత్వం వహించారు.

ఈ క్రమంలో అబ్రహం మునీర్ లకు ఏర్పడిన గురు శిష్యులు బంధంతో కార్మికుల వెట్టి చాకిరీ, శ్రమ దోపిడీ, కార్మికుల పై దౌర్జన్యం చేసే గుండాల చర్యలకు మరింత బలంతో వ్యతిరేకంగా ప్రతిఘటించారని పేర్కొ న్నారు.

## ఉపేనల ఉద్యమించిన మందమర్రి ప్రజలు..

మహిళల అత్యాచారాలు హత్యలు సర్వసాధారణంగా మారిన నేపథ్యంలో భూస్వామిని ఎదిరించి అయిన గుండెలకు దేహశుద్ధి చేసే అబ్రహం, మునీర్ సహా యువకులకు కార్మికులు కార్మిక ప్రాంత ప్రజల బ్రహ్మరథం పట్టారు. జనవరి 5. 1979లో కేకే 1 సి.ఎస్.పి లోడింగ్ కంట వద్ద అసంఘటిత కార్మికుల పై దౌర్జన్యం చేస్తూ డబ్బులు లేకుంటున్న గుండాలు ప్రణాళికతో అబ్రహం పై దాడి చేశారు. గుండాల నుండి అబ్రహం ను కాపాడే క్రమంలో గుండాలను ఎదిరించి మునీర్ సైతం గాయపడ్డారు. యువకులు, కార్మికులు గుండాల పై తిరగబడటం గాయపడిన తమ ప్రియతమా నేతలను ఆసుపత్రికి తరలించారు. దాడిని నిరసిస్తూ మరసటి రోజు కేకే 5 గని కార్మికులు, బంగ్లాస్, పాలచెట్టు మీదిగా నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా వెళ్ళిన క్రమంలో పెద్దసంఖ్యలో కార్మిక వాడల ప్రజలు పొగై స్థానిక భూస్వామికి చెందిన సినిమ హాల్ కు నిప్పు పెట్టడం అటుపిమ్మట సమీపంలో కల్లు దుకాణాన్ని అగ్నికి ఆహుతి చేశారు. ఆగ్రహజ్వాలతో దొరల ఘడికి బయల్దేరిన ప్రజలు రామన్ కాలనీ సమీపంలో మరో మద్యం దుకాణాన్నికి నిప్పు పెట్టడం నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పై పొజిషన్ తీసుకొని ఉన్న పోలీసులు జరిపిన కాల్పులలో ఆరుగురు మృతి చెందగా ముప్పై మందికి పైగా తీవ్రంగా గాయపడగా ఈ ఘటన అగ్రగామిగా నిలిచింది.

## అబ్రహం హత్య..

కార్మిక ప్రాంత ప్రజల నుండి గ్రామీణ ప్రాంతాల ప్రజల వరకు అందరికి అందుబాటులో ఉంటూ సేవలు అందించిన అబ్రహం మునీర్ లంటే భూస్వామికి కంటగింపుగా మారింది. ప్రజల ఆదరణ అభిమానాన్ని పొందిన అబ్రహం ఉంటే తమ ఉద్యమానికి ముప్పుగా భావించిన సికాస ముసుగులో భూస్వామి కిరాయి హంతకులైనా విప్లవకారులు సైతం తమ ఉనికి చాటుకునే లక్ష్యంగా రామన్ కాలనీలోని అబ్రహం నివాసంలో భార్య ఒమన, కూతురు బ్లేసి అబ్రహం, కుమారుడితో భోజనం చేస్తున్న సమయంలో కత్తులు గుడ్డలతో సుపారీ ముఠా హత్య చేసిందని అన్నారు. నేడు అబ్రహం బ్రతికి ఉంటే దేశవ్యాప్తంగా కార్మికుల బ్రతుకులకు భద్రత ఉండేది అని అన్నారు. మంచి చేసినందుకే మానవతామూర్తిని హత్య చేయడం జరిగిందని ప్రతి ఏటా ఆ మహినియుడి జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తమ నేతను పొట్టన పెట్టుకున్న వారు లేకుండా పోయారని తమ నాయకుడు ప్రజల హృదయాలలో మహొన్నత వ్యక్తిగా సజీవంగా ఉన్నారని అన్నారు. అబ్రహం వర్ధంతి సందర్భంగా మందమర్రిలోని ఏఐటీయూసీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కమ్యూనిస్ట్ నాయకులు కార్యకర్తలు పాలగొని నివాళులు అర్పించారు. అనంతరం ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి మార్కెట్ కేంద్రంలోని అబ్రహం స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ, భీమనాధుని సుదర్శన్, దాగం మల్లేష్, సోమిశెట్టి రాజేశం, పట్టణ సిపిఐ కార్యదర్శి కామెర దుర్గారాజు, ఇప్పకాయ లింగయ్య, కంది శ్రీనివాస్, పెద్దపెల్లి బానయ్య, ఎగ్గిట్ రాజేశ్వరరావు, ములకలపల్లి వెంకటేశ్వర్లు, జి సుదర్శన్ రెడ్డి, టి టైప్ వేణు, భగత్ సింగ్ నగర్ సమేందర్, రాయబారపు వెంకన్న, రసూల్, పి శర్మ, కల్వల శ్రీనివాస్, పారి పెల్లి సంజీవ్ కుమార్, మర్రి కుమార్, ఆంటోనీ దినేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం ఐకెపి సెంటర్ల వద్ద రైతులకు నరకయాతన

- పది రోజులుగా వడ్లు నిల్వ ఒక్క క్వింటాల్ కూడా కొనలేదు
- టార్పాలిన్ నీడ త్రాగునీరు కూడా లేని దుర్భర పరిస్థితి

మిల్లుల అలాట్మెంట్ లో జాప్యం ఎందుకు కమిషన్ లావాదేవీలు అడ్డంకా?

.తక్షణ కొనుగోలు నష్టపరిహారం ఇవ్వాలంటూ బీజేపీ హెచ్చరిక

.ఎల్కతుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

అక్టోబర్ 04:

ఎల్కతుర్తి మండల పరిధిలోని ఐకెపి సెంటర్లలో రైతుల పంట కొనుగోలు పర్వం ఆందోళనగా మారింది పది రోజులుగా వడ్లను ఐకెపి సెంటర్లకు తెచ్చి నిల్వ పెట్టిన రైతులు ఇప్పటి వరకూ ఒక్క క్వింటాల్ కూడా ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనలో ఉన్నారు సెంటర్లలో కనీస సౌకర్యాలు కూడా లేవని బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు వడ్లపై కప్పేందుకు టార్పాలిన్ కవర్స్ లేకపోవడం రైతులు నీడా లేకుండా వర్షం ఎండలో వేచి ఉండడం తాగునీటి సదు పాయం కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు ఎండ బోసిన వడ్లు వర్షంలో తడిసి మొలకెత్తడం ప్రారంభమవుతుందని పంట నాశనం అవుతున్నా ప్రభుత్వం మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తోంది అన్నారు గన్నీ సంచులు యార్డు లోటు కాకుండా లక్షల్లో ఉన్నా రైతులకు ఇవ్వకపోవడం వెనుక కమిషన్ రాజకీయాలున్నాయా అని ప్రశ్నిం చారు పది రోజులు గడిచినా మిల్లుల అలాట్మెంట్ ఇవ్వకపోవడం విశ్వసనీ యమా రైతులను ఇలాగే వేధిస్తూ ఉంటే



ప్రజా ప్రభుత్వం రైతు వ్యతిరేకమని ఎద్దేవా చేశారు పంట కోయడం నుంచి అమ్మేవ రకు రైతు నరకం అనుభవిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు సకాలంలో కొను గోలు జరిగి ఉంటే రైతు నష్టానికి గురయ్యేవాడు కాదని ఇప్పుడు తడిసిన ధాన్యం తక్కువ రేట్లకు విక్రయించే పరిస్థితి వచ్చిందని అన్నారు ప్రభుత్వ వైఖరి రైతుల భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆయన పేర్కొన్నారు ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే భారతీయ జనతా పార్టీ రైతులతో కలిసి రోడ్లపైకి వచ్చి పోరాటం ప్రారంభిస్తామని శ్రీకాంత్ యాదవ్ విలేకరుల సమక్షంలో హెచ్చరించారు రైతుల కష్టం తెలిసి కూడా స్పందించని ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదని రైతుల కన్నీళ్లు చెమట విలువ తెలుసుకుని తక్షణమే కొనుగోలు నష్టపరిహారం ప్రకటించాలి అని డిమాండ్ చేశారు ఈ సందర్భనలో కంచర్ల శంకరయ్య జనగాం కిష్టయ్య కోడం రమేష్ ఠాకూర్ శ్యామ్ సింగ్ అంబిర్ శ్రీనివాస్ అల్లికుమార్ దాసరి సాయి తేజ బాడిశే కుమారస్వామి మంతుర్తి తిరుపతి యాదవ్ స్థానిక రైతులు పాల్గొన్నారు

# అప్పుల బాధలు తీర్చే ఉసిరి దీపం. నేడే కార్తీక పౌర్ణమి చేయాల్సినదిదే!

కార్తీక పౌర్ణమి రోజున ఉసిరి దీపం వెలిగించడం అత్యంత శుభప్రదం.
నేడు కార్తీకపౌర్ణమి రోజు సాయంత్రం ఉసిరి దీపం వెలిగించే విధానం
దీపాన్నిపూజామందిరంలేదా తులసి కోట దగ్గర పెట్టి పూజ చేయాలి
ఉసిరి దీపం వెలిగించేటప్పుడు ఈ తప్పులు చేయకూడదు
ఉసిరి దీపం పెట్టిన తర్వాత దీపాన్ని విసర్జన చేసే విధానం

**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి తిథి అత్యంత పవిత్రమైనది. ఈ రోజు శివ కేశవుల ఆరాధనకు చాలా ముఖ్య మైనది. ఈ శుభ దినాన ఉసిరి దీపాన్ని వెలిగి ంచటం ద్వారా లక్ష్మీ నారాయణుల అనుగ్రహాన్ని పొందవచ్చని పురాణాలు చెబుతున్నాయి. ఉసిరి చెట్టును విష్ణు స్వరూపంగా, దీపాన్ని లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. ఆయుష్షు, ఆరోగ్యం, అప్పుల బాధల నుంచి విముక్తిని ఇచ్చే ఈ ఉసిరి దీపాన్ని ఎలా వెలిగించాలి? పూజలో ఎలాంటి పొరపాట్లు చేయకూడదు? అనే వివరాలు తెల్సుకునే ప్రయత్నం చేద్దాం!

**కార్తీక పౌర్ణమి రోజున ఉసిరి దీపం వెలిగించడం అత్యంత శుభప్రదం.**

కార్తీక పౌర్ణమి రోజున ఉసిరి దీపం వెలిగించడం అత్యంత శుభప్రదం. ఉసిరి చెట్టు విష్ణుమూర్తి స్వరూపం, దీపం లక్ష్మీదేవికి ప్రీతిపాత్రమైనది. అందుకే ఈ దీపారాధన ధనం, ఆరోగ్యం ఇస్తుంది. ఈ దీపం వెలిగించటం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుంది. ఇంట్లో ధన స్థిరత్వం ఉంటుంది. దీర్ఘకాలంగా వెంటాడుతున్న అప్పుల సమస్యలు తొలగిపోతాయి. ఆర్థిక ఇబ్బందులు దూరమవుతాయి. ఉసిరి దీపం ఆయుష్షు, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. అలాగే, జాతకంలోని గ్రహ దోషాలు, పితృ దోషాలు తొలగిపోతాయి. సకల పాపాలు హరిస్తాయి.

**కార్తీక పౌర్ణమి రోజు సాయంకాలం ఉసిరి దీపం వెలిగించే విధానం**

పౌర్ణమి రోజు సాయంకాలం ఈ దీపాన్ని వెలిగించాలి.పూజకు రెండు తాజా ఉసిరి కాయలు తీసుకోండి. వాటిని శుభ్రంగా కడగాలి. వాటిని మధ్యలో కోసి, లోపలి గుజ్జును తీసేసి, గిన్నెలా తయారు చేయాలి.దీపారాధన: ఈ ఉసిరి గిన్నెల్లో ఆవు నెయ్యి లేదా నువ్వుల నూనె పోయాలి. కొత్త దూది వత్తిని ఆ నూనెలో ముంచి,



ఉసిరి గిన్నెల్లో వేసి దీపం వెలిగించండి.

**దీపాన్నిపూజామందిరంలేదా తులసి కోట దగ్గర పెట్టి పూజ చేయాలి**

ఈ దీపాన్ని పూజామందిరం ముందు లేదా తులసికోట దగ్గర పెట్టి పూజ చేయాలి. తులసికోట ముందు దీపం పెడితే విష్ణుమూర్తి ఆశీస్సులు లభిస్తాయి.దీపం ఆరిపోయే వరకు దానిని కదపకుండా చూడండి. పూజ తర్వాత నైవేద్యం సమర్పించి, హారతి ఇవ్వండి.

**ఉసిరి దీపం వెలిగించేటప్పుడు ఈ తప్పులు చేయకూడదు**

పొరపాటున కూడా పగిలిన, దెబ్బతిన్న లేదా పురుగులు పట్టిన ఉసిరికాయలు వాడకూడదు. తాజా ఉసిరిని మాత్రమే ఉపయోగించాలి. పువ్వొత్తిని నిలబె ట్టేందుకు ఉసిరికాయను పైన కట్ చేయడం వంటివి చేయడం అపరాధం అని గుర్తించగలరు.దీపం వెలిగించాక, అది పూర్తిగా ఆరిపోయే వరకు దానిని ఎట్టి పరిస్థితుల్లో కదపవద్దు. మధ్యలో ఆర్ప కూడదు. దీపం ఆరిపోయేవరకు దానిని కదపకుండా చూడండి.పూజ తర్వాత నైవేద్యం సమర్పించి, హారతి ఇవ్వండి.

**ఉసిరి దీపం పెట్టిన తర్వాత దీపాన్ని విసర్జన చేసే విధానం**

ఉసిరిని దీపం పెట్టిన తర్వాత ఉసిరిని చెత్తబుట్టలో వేయకూడదు. మరుసటి రోజు ఉదయమే దానిని తీసుకుని, శుభ్రమైన నదిలో, పారే నీటిలో లేదా మట్టిలో విసర్జించండి.

# జూబ్లీహిల్స్ రాజీవ్‌నగర్‌లో ఓటర్ వెరిఫికేషన్ , బొట్టు కార్యక్రమం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ రాజీవ్‌నగర్ పరిధిలో బూత్ నంబర్లు 80, 81, 82, 83, 85 , 86 గల ప్రాంతాల్లో మంగళ వారం రోజు ఓటర్ వెరిఫికేషన్, బొట్టు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది.బొట్టు అంటే కేవలం ఒక చుక్క కాదు అది మహిళా శక్తికి, బాధ్యతకు, విశ్వాసానికి ప్రతీక.ఈ కార్యక్రమంలో మహిళలు బొట్టు పెట్టుకుంటూ “ఓటు హక్కు పవిత్రమైనది, దాన్ని ఉపయోగించడం మన కర్తవ్యం” అనే సందేశాన్ని పంచుకున్నారు. ప్రజాస్వామ్య బలానికి ఇది ఒక చిహ్నంగా నిలిచింది.స్థానిక నాయకులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ వివరాలను ధృవీకరించారు, కొత్త ఓటర్ల నమోదుకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం ఉత్సాహంగా, స్ఫూర్తిదాయకంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ,శక్తి కేంద్ర కోఆర్డినేటర్ నీలం శ్రీనివాస్ రాజు వారి టీం, ఔటర్ ఇంచార్జ్ రాజేష్ ,రాజు ఆయన టీమ్ రాజి, జ్యోతి, అంజలి, దివ్య, రీనా తదితరులు చురుకుగా పాల్గొన్నారు.ప్రతి బొట్టు ఓ బాధ్యత ప్రతి ఓటు ఓ మార్పు అంటూ వినూత్న ప్రచారం చేసారు.



# ఆనంద్ నగర్ కాలనీవెల్ఫేర్ అసోసియేషన్ మనుగడలో ఉన్నది..

దుష్ప్రచారం ను నమ్మవద్దు..కార్యవర్గ సభ్యులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

కొండాపూర్ డివిజన్ ఆనంద్ నగర్ కాలనీ కొండాపూర్, 8వ పోలీస్ బటాలియన్ ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కొండాపూర్ శేరిలింగంపల్లి ఆనంద్ నగర్ కాలనీ కార్య వర్గ సభ్యుల కమిటీ పరిశీలించి, తర్వాత అభిప్రాయాలను స్వీకరించిన తరవాత తెలియజేస్తున్నాము ఆనంద్ నగర్ కాలనీ అసోసియేషన్ రద్దు కాలేదు అలాగేఅసోసియేషన్ యాక్టివేషన్ లో ఉన్నది.అలాగే కొందరు దుష్ప్రచారం చేస్తూ. అసోసియేషన్ మీద బురద జల్లాలని ప్రచారం చేస్తున్నారు. అసత్యపు బహిరంగ పత్రిక ప్రకటన విడుదల చేసి గందర గోళం సృష్టించే వారి చేష్టల పై అసోసియేషన్ కమిటీ, కాలనీవాసులు కలిసి సమావేశం ఏర్పాటు చేసి ఇటువంటి దుష్ప్రచారాలను ఎవరు నమ్మ వద్దు అని పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఆనంద్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

**ANAND NAGAR COLONY**
**WELFARE ASSOCIATION**
Anand Nagar Colony Kondapur, Near 8th Police Battalian Sherilingampally, Rangareddy, Hyderabad - 500084
Rg.No: 422 of 2025

# హజరత్ జిందాషా మదార్ ఉర్సు షరీఫ్ ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని,128 - చింతల్ డివిజన్ హెచ్.ఎం. టీ హజరత్ జిందాషా మదార్ దర్గాలో ఈనెల 9వ తేదీ నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఉర్సు ఉత్సవాల వేడుకల వాల్ పోస్టర్ (గోడ ప్రతి) ను ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతులమీదుగా కమిటీ సభ్యులు ఆవిష్కరింపచేశారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు ఎండి. అబ్దుల్ ఖాదీర్, సభ్యులు ఎండి. రియాజ్, బాబుమియా, ఎండి.రషీద్, గౌస్ భాయ్, కాశిఫ్, చాంద్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణం కోసం 2005 నుంచి కృషి చేస్తున్నట్లు తెలిపిన చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు నిన్న చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందడం పలువురు గాయపడడం చాలా బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో కుటుంబాలకు, క్షతగాత్రులకు సానుభూతిని తెలిపారు. నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జాతీయ ఉపాధి పథకం ప్రారంభం చేసేందుకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి వచ్చినప్పుడు వినతి పత్రం అందించినట్లు గుర్తు చేశారు నాటి నుంచి నేటి వరకు ఈ రహదారి నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చేవెళ్లకి వచ్చినప్పుడు చేవెళ్ల జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రతి పాదాలను పెట్టినట్లు వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రోడ్డు నిర్మాణంకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర మంత్రులు భారత ప్రభుత్వం హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు



# 30 ఏళ్ళుగా పోలీసు వ్యవస్థలో వివిధ విభాగాల్లో పని చేసిన పోలీసు అధికారుల కి సత్కారం..

**పటాన్ చెరు నీలగిరి వార్త..**

ఆదివారం రోజున పటాన్ చెరువులో పోలీస్ డిపార్ట్మెంట్లో 30 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా, సంగారెడ్డి సిఐ రమేష్, ఆదిలాబాద్ ఏఎస్ఐ భూమన్న ,జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అర్జున్ ,హైదరాబాద్ ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ గోపాల్ ,కర్నూల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బషీర్ ,వరంగల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ,సిద్దిపేట్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రవిరాజు,నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వాటర్ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి ,కామారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జీవన్ ,కామారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సంతోష్ ,ఆంధ్రప్రదేశ్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి ,నిజామాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దేవదాస్ ,ధర్మ గౌడ్ డిచ్ పల్లిల లో సేవలు అందించిన అధికారులు కలిసిన శుభ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి పోలీసు మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా 30 సంవత్సరాలుగా వారు పోలీస్ శాఖకు చేసిన కృషికి, ప్రజాసేవను గుర్తుచేసి వారు వారి సర్వీసులో మరెన్నో ఉన్నత పదవులు చేరుకోవాలని అభిలషించారు , ఈ కార్యక్రమంలో అఫ్జల్ , సాయి వెంకట హర్ష, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను కలిసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మీర్జా గూడ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలో ఉన్న దన్నారం తాండ శ్రీ రామ్ నగర్ కాలనీకి చెందిన తారాబాయ్ ఇంటిని మంగళవారము తెలంగాణా రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి సందర్శించారు. తారాబాయికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రకటించిన ఏడు లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటుగా తన స్వంతంగా లక్ష రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. నిన్నటి బస్సు ప్రమాదం దురదృష్టకరం, చనిపోయిన మనిషిని తీసుకురాలేం, ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించింది. ఈరోజు ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. అదేవిధంగా నా వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర ,తహసిల్దార్ లక్ష్మీనారాయణ మరియు ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



# సీఎం ర్యాలీ ఏర్పాట్లు పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్ పేట్ లో రేపు సీఎం ర్యాలీకి సంబంధించిన ఏర్పాట్లని మంత్రి వివేక్ వెంకటస్వామి తో పాటు కాంగ్రెస్ నాయకులతో కలిసి సభస్థలిని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ లో రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్ షో ను విజయవంతం చేసేందుకు లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు మంత్రి వివేక వెంకటస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సభస్థలిని పరిశీలించడం జరిగింది..ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావు గారిని పరామర్శించిన శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కోకాపేట్ లోని క్రీన్స్ విల్లాస్ లో మాజీ మంత్రి హరీష్ రావు గారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పరమర్శించారు. ఇటీవల తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, కుంతి నాగరాజు, సుధాకర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ జీతయ్య బీఆర్ఎస్ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా యూసఫ్ గూడా డివిజన్ లో మైనార్టీ నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, గార్లతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.

# జీ హెచ్ ఎం సి అధికారిపై పుప్పాల భాస్కర్ గారి ఫిర్యాదు



**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

జీడిమెట్ల పరిధిలోని ప్రగా టూల్స్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసినందుకు జీ హెచ్ ఎం సి జీ హెచ్ ఎం సి టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి మధు కుమార్ నుండి అసభ్య ప్రవర్తనకు గురైనట్లు పుప్పాల భాస్కర్ ఆరోపించారు.పుప్పాల భాస్కర్ గారు, మాట్లాడుతూ “ప్రగా టూల్స్ కాలనీలో కమర్షియల్ షట్టర్లు నిర్మాణం జీ హెచ్ ఎం సి అనుమతులు లేకుండా జరుగుతుండడంతో అధికారులకు ఫిర్యాదు చేసాన్నారు. కానీ టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్న మధు కుమార్ నా ఫిర్యాదును పట్టించుకోకపోగా డబ్బులు వసూలు చేయడానికి ఫిర్యాదు చేశారా అంటూ హేళన చేస్తూ అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. ప్రజలు న్యాయం కోరితే వారిని అవమానించడం తగదు” అని ఆయన అన్నారు.అలాగే “నగర పౌరులుగా మనం అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయడం మన హక్కు. అధికారులు ప్రజల సమస్యలు విని, తగిన చర్యలు తీసుకోవాలి. అయితే కొందరు అధికారులు తమ బాధ్యతను విస్మరిస్తున్నారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ గారు న్యాయమైన విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను” అని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పుప్పాల భాస్కర్ గారు కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గారికి లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. ఇందులో అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారిపై విచారణ జరపాలని,ప్రజలకు గౌరవంగా వ్యవహరించే విధానాన్ని అమలు చేయాలని కోరాన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ఫిర్యాదు చేసిన వ్యక్తులతో అధికారుల ప్రవర్తనలో మార్పు రావాలని ఆయన డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బి ఆర్ ఎస్ భారీ మెజార్టీతో విజయం సాధించాలి..

## మారబోయిన రవియాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి యువ నేత, రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్‌నగర్ ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి పాదయాత్ర ను సమర్థవంతంగా నిర్వహించారు.ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలకు కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం రవి యాదవ్ తన శ్రేణులతో కలసి ఉత్సాహంగా ప్రచారం చేపట్టారు.ప్రజల నుంచి ఈ ప్రచారానికి విశేష స్పందన లభించింది. సుల్తాన్‌నగర్ వీధులు కారు గుర్తుకు ఓటు అభివృద్ధికి ఓటు అంటూ నినాదాలతో మార్మోగాయి.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజు, అలీ, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, ఫిరోజ్ ఇతరులు పాల్గొన్నారు.





# అగ్రహంతో తాండూరు ప్రజల నిరసన

- తాండూరు హైదరాబాద్ రోడ్ విస్తరణకు డిమాండ్!
- నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, అన్ని పార్టీల నాయకులు

**తాండూరు,నవంబర్ 4 నీలగిరివార్త :**

తాండూరులో అగ్రహంతో ప్రజలు నిరసన చేపట్టారు. తాండూరు – హైదరాబాద్ రోడ్ విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తాండూరు పట్టణంలో సకలజనాలతో కలిసి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నిరసన చేపట్టారు. తాండూర్ డెవలప్ మెంట్ ఫోరం ఆధ్వర్యంలో జనం యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి పెద్ద నిరసననే చేపట్టారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మిర్జాగూడ ప్రాంతంలో సోమవారం రోజు ఓవర్ లోడ్ కంకరతో దూసుకొచ్చిన ఒక టిప్పర్ తాండూర్ ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో 21 మంది మృతి చెంది అందులో అనేకమంది గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పెద్ద దుర్ఘటనను చూసిన తాండూరు యువత జనం కదిలి వచ్చి తాండూర్ లోని విలేమున్ చౌరస్తాలో రోడ్లపై బయటాయించి భావుద్వేగాలతో నినాదాలు చేస్తూ రోడ్ల పనులు చేపట్టాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు విస్తరణకు అవసరమైన నిధులను మంజూరు చేసినప్పటికీ, ఎన్నికల అనంతరం కోర్టులో ఉన్న కేసులపై స్పందించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేసిందని ఆయన విమర్శించారు.ప్రజల ప్రాణ భద్రతను పరిగణనలోకి తీసుకొని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకొని మళ్లీ ఎలాంటి ప్రమాదాలు జరగకముందే రోడ్ విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని పైలెట్ రోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు. తాండూరు – హైదరాబాద్ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.




# వరుస ప్రమాదాలతోనైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పరిధిలోని మీర్జాగూడ గేటు వద్ద నిన్న జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి తరపున గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే బస్సు ప్రమాదాలు జరగడం అందులో మృతుల సంఖ్య ఎక్కువగా ఉండడం సమాజాన్ని కలిచి వేస్తుందని, ప్రమాదం జరిగిన సమయంలో అధికారులు హడావుడి చేయడమే గాని ఆ తర్వాత రెగ్యులర్ చెకప్ లు లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయనిఅన్నారు. ఇది ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిన సంఘటనగా కనిపిస్తుందని అన్నారు. ఒకవేళ అక్కడ భారీ గుంత లేకుండా ఉండి ఉంటే ఇలాంటి సంఘటన జరగకపోయేదని కావున ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ల పేరుతో డబ్బులు ఇచ్చి చేతులు దులుపు కోకుండా రోడ్డు ప్రమాదాలకు కారణమైనటువంటి అధికారులను సస్పెండ్ చేసి రవాణా శాఖ అధికారులు నిత్యం చెకప్ లు చేసుకుంటూ ఉంటే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగవు అని అన్నారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు చనిపోవడం, అనేకమంది తమ కుటుంబ సభ్యులను కోల్పోవడం వారి ఆవేదనలు, ఆక్రందనలు తీర్చలేమని కావున ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి అధికారులతో సక్రమంగా పని చేయించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు సిపిఐ తరపున సంతాపాన్ని తెలియజేస్తూ మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు హరీష్ రెడ్డి, మల్లారెడ్డి, గౌస్, ఎల్లయ్య, వెంకటేష్, జంబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టుల సంక్షేమానికి టిడబ్ల్యూజేఎఫ్ కృషి

## రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కృషి చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ అన్నారు మంగళవారం జీడిమెట్ల పరిధిలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద ఇండియన్ ఫెడరేషన్ ఆప్ వర్కింగ్ జర్నలిస్ట్ 75వ ఆవిర్భావ దినోత్సవా ల ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో కృషి చేసేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మాత్రమేనని అన్నారు. ఏ రాజకీయ పార్టీలకు అనుబంధంగా లేకుండా ఒక స్వతంత్ర వ్యవస్థ లాగా జర్నలిస్టు ఫెడరేషన్ పనిచేస్తుందని అన్నారు. కుత్బుల్లాపూర్ లోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా టిడబ్ల్యూజేఎఫ్ పాటుపడుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో పి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ స్థాయిలో ఐ ఎఫ్ డబ్ల్యు జె యూనియన్ కు అనుబంధంగా కొనసాగుతుందని అన్నారు. అనంతరం ఐ ఎఫ్ డబ్ల్యూ జె 75వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కేకులు కట్ చేసి జర్నలిస్టులు పరస్పరం తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా, గడ్డమీది అశోక్, కుత్బుల్లాపూర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శంకర్, గోవిందరావులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

132 – జీడిమెట్ల డివిజన్ “సన్మాన్ ట్రినిటీ విల్లాస్” సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని భూగర్భ డ్రైనేజ్, రోడ్డు సమస్యలపై విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వెలుస్తున్న కొత్త కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో సన్మాన్ ట్రినిటీ విల్లాస్ లో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నవీన్ ఎనుముల, ప్రధాన కార్యదర్శి పట్నాయక్, కోశాధికారి ఎం.నితిన్, ఉపాధ్యక్షులు వీరేంద్ర, సభ్యులు సంతోష్, అరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, రామిరెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# హెూం గార్డ్ అధికారి సిహెచ్. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాము

## జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈరోజు జిల్లా పోలీస్ కార్యలయం లోని ఎం టి సెక్షన్ (మోటార్ ట్రాన్స్‌పోర్ట్ సెక్షన్) లో విధులు నిర్వహిస్తూ, అకాల మరణం చెందిన హెూం గార్డ్ అధికారి సిహెచ్. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ పరామర్శించి, వారికి అండగా ఉంటామని పూర్తి భరోసా కల్పించారు. శ్రీనివాస్ హఠాత్తు మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, ఇది పోలీస్ శాఖకు కూడా తీరని లోటు అని ఎస్పీ పేర్కొన్నారు. మృతుని మరణానికి సంబంధించి ఉన్న అనుమానాలు, ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలో కరెంట్ షాక్‌కు గురై మరణించారా లేదా మరేదైనా ఇతర కారణంతో మృతి చెందారా అనే విషయంపై దర్యాప్తు జరుగుతోందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసులో వాస్తవాలు తెలుసుకోవడానికి శాస్త్రీయ పద్ధతి అయిన పి ఎం ఈ (పోస్ట్ మార్టం ఎగ్జామినేషన్) తుది నివేదిక కీలకం అవుతుందని, ఆ నివేదిక వచ్చేవరకు ఎలాంటి ముందస్తు నిర్ధారణకు రావద్దని ఎస్పీ సూచించారు.ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ కూడా అధైర్యపడకుండా, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పోలీస్ డిపార్ట్మెంట్ తరపున ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని, కేసు దర్యాప్తు విషయంలో మరియు శాఖ పరమైన సాధ్యమైన అన్ని విధాలా సహకారం అందించడానికి తాము అందుబాటులో ఉంటామని కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ వ్యక్తిగతంగా హామీ ఇచ్చారు. జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ , వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , వికారాబాద్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ , ఇతర అధికారులు కుడా పాల్గొన్నారు .



# పత్తి కొనుగోలులో నిబంధనలను తొలగించాలి

## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ )సంస్థ ఆద్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా మాత్రమే ఉంటుంది. రైతులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యేశం. గత ఏడాది వరకు ఎకరాకు 11 క్వింటాల వరకు పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది దానిని 7 క్వింటాళ్ళకు తగ్గించారు. ఈ నిర్ణయం వలన పత్తి పండించే రైతులకు నష్టం జరుగుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఎకరాకు 13 క్వింటాల వరకు కొనుగోలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా తెలుగు ఎల్1, ఎల్2, ఎల్ 3 అనే సిస్టం తీసివేసి రైతులు ఏ మిల్లుకు అయినా తీసుకుని వెళ్ళి అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా కురవడంతో పత్తిలో తేమ శాతం పెరిగింది. సి సి ఐనిబంధనలలో ప్రస్తుతం ఉన్న తేమశాతం నిబంధన 8 నుండి 12 ను తీసీవేసి 16 శాతం వరకు తేమ ఉన్నా రైతుల నుండి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది బిజెపి ఎంపీ లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. తెలంగాణ పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, మా విజ్ఞప్తిని కూడా పరిగణనలోకి తీసుకుని మీరందరూ ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పత్తి రైతులను కాపాడాలి.




# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో బి ఆర్ ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

జూబిలీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్,బీ ఆర్ ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. సోమవారం రోజు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం ను చేసారు. బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద భాస్కర్ రావు తో కలిసి బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మ ని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటర్లను ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థించడం జరిగింది. ప్రజల నుండి అనూహ్యంగా స్పందన రావడం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఉత్సాహం ను ఇచ్చిందని తప్పక బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయం సాధిస్తారు అని శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలేష్, సతీష్, మైనారిటీ నాయకులు అహ్మద్ బాబా తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వైద్య విద్య పట్ల ఆసక్తి, ఆరోగ్యం పై శ్రద్ధ పెంచడానికి మెడ్ ఎక్స్ 2025 దోహదం

**తరగతి గదిలో విన్న పాఠ్యాంశాలను మెడికల్ ఎగ్జిబిషన్ లో ప్రాక్టికల్ గా ప్రదర్శన ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయలత**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు నవంబర్ 3, 4 వ తేదీలలో జరిగిన మెడ్ ఎక్స్ 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలల నుంచి , ఫార్మసి , నర్సింగ్ కాలేజ్ ల నుండి 6000 వేల మంది విద్యార్థులు పాల్గొని మెడికల్ కాలేజ్ నందు ఏర్పాటుచేసిన వివిధ విభాగాలను సందర్శించారని సూర్యాపేట మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జయలత అన్నారు. రెండు రోజులుగా మెడికల్ కాలేజీలో నిర్వహించిన మెడికల్ ఎగ్జిబిషన్ ముగింపు సందర్భంగా మంగళవారం వివిధ రకాల మెడికల్ ఎగ్జిబిషన్ ను పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులకు వైద్యరంగం పట్ల, ఆరోగ్యం పట్ల చెప్పాల్సిన అన్ని విషయాలను కూడా ప్రదర్శనలో సోదారణంగా, ప్రయోగాత్మకంగా వివరించినట్లు వెల్లడించారు. తరగతి గదులలో విద్యార్థులు పాఠ్యాంశాలలో నేర్చుకున్న విషయాలను మెడికల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రాక్టికల్ గా కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించడం జరిగిందన్నారు. నేడు వైద్యరంగంలో వస్తున్న వివిధ సాంకేతిక పరికరాలు, వాటి పనితీరు ఆపదలో ఉన్న వారికి ఏ విధమైన వైద్యం అందిస్తారు అనే విషయాలను ఈ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులకు తెలియజేసినట్లు తెలిపారు. చనిపోయిన మనిషి శరీరం చూపిస్తూ మానవ శరీరంలో వుండే వివిధ భాగాలు పనిచేసే విధానం వివరించారని తెలిపారు. అకస్మాత్తుగా గుండె ఆగిపోయిన వారికి సిపిఆర్ ద్వారా ఎలా బతికించాలి, నార్మల్ డెలివరీ ఎలా చేయాలి, పాముకాటుకి, కుక్క కాటు గురైన వారికి ఎటువంటి అందించాలి, పురుగుమందులు తాగిన వారికి ఎటువంటి ప్రాథమిక చికిత్స అందించాలి అనే విషయాలను విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా తెలియజేశామని చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో గురైన వారికి తక్షణమే ఎటువంటి వైద్యం అందించాలనే విషయాల మీద ప్రాక్టికల్ గా అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు వైద్య రంగం పట్ల ఆసక్తి కనపరచటానికి మెడ్ ఎక్స్ 2025 ఎంతగానో తోడ్పడిందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారని



ఆమె తెలిపారు. డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల ఎటువంటి నష్టం జరుగుతుంది, మన శరీరం మీద డ్రగ్స్ ప్రభావం ఏమిటి అనే విషయాలను విద్యార్థులకు వివరించామని వెల్లడించారు. టెలిఫోన్ అధికంగా వాడడం వల్ల అది మన బ్రెయిన్ మీద, ఇతర విభాగాల మీద ఏ విధంగా దుష్ప్రభావం కలిగిస్తుంద నే విషయాలను కూడా విద్యార్థులకు స్పష్టంగా వివరించినట్లు ఆమె చెప్పారు. ఏదైనా క్రైమ్ జరిగినప్పుడు అక్కడికి పోరెన్సిక్ నిపుణులు వెళ్లి అక్కడ ఎలా క్లూస్ సేకరిం చాలనే విషయం విద్యార్థులకు ప్రయోగాత్మకంగా ప్రదర్శించడం జరిగిందని వివరించారు. మహిళలకు పోషకార లోపంతో వచ్చే ఆరోగ్య సమస్యలు, మహిళకు ఎక్కువగా వచ్చే గర్భాశయ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ గురించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ మెడికల్ ఎగ్జిబిషన్ లో పలు వైద్య విభాగాల విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్లు చిన్నం గీత, శ్రీకాంత్, బొల్లంపల్లి బాబురావు, జటావత్ వెంకట దుర్గా శివప్రసాద్, నిషాణం గురు రాజ్, తరుణి, జిమియా, ఈశ్వరమ్మ, జల్లి పద్మజ, బుక్కె ఆనంద్ కుమార్, పారుపల్లి సతీష్, అరుణ కుమారి, శ్రీకాంత్ బట్, రాధిక, పద్మావతి, జమీమా, ఈశ్వరమ్మ, రఘురామిరెడ్డి, అర్చన, యశ్వంత్, కిరణ్మయి, వివాస్వన్, సూపరిండెంట్ ఈశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా వన్డే ప్రపంచ కప్ విజేతలకు శుభాకాంక్షలు

**భారత నారి జయభేరి జయహో జయహో**

**కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేసిన మహిళలు**

**దేవరకొండ నీలగిరి వార్త**

వన్డే వరల్డ్ కప్ విశ్వవిజేతగా నిలిచిన మహిళా భారత క్రికెట్ జట్టుకు పట్టణ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేస్తూ మంగళవారం స్థానిక గ్రంథాలయంలో కేక్ కోసి భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణాఫ్రికాపై తొలిసారి టైటిల్ సాధించిన టీమిండియా కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తారని అందుకు ఉదాహరణనే మహిళ వన్డే ప్రపంచ కప్ విజేత భారత్ అని తెలిపారు. మహిళలను తక్కువ అంచనా వేయవద్దని మహిళల పట్ల చిన్నచూపు చూడవద్దని తెలిపారు. కృషి పట్టుదల ప్రావీణ్యం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని తెలిపారు. చిన్నారులను సైతం ఆయా రంగాలలో వారి ఆసక్తిని గమనించి ప్రోత్సహించాలని ఎవరికీ ఏ ప్రతిభ ఉంటుందో చిన్నతనంలో చెప్పలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు చేరుపెల్లి జయలక్ష్మి , ప్రధాన కార్యదర్శి గంజి యాదమ్మ , కోశాధికారి సంగిశెట్టి జోష్ణ , ఏషాల అలివేలు, వనం చంద్రకళ, సిరందాసు పావని, చిలువేరు ముత్తమ్మ, పానుగంటి రాధా, చిలువేరు నిర్మల, ఇడం ఉమా వనం వసంత, శిరందాసు భాగ్యలక్ష్మి , శిరందాసు పార్వతి, లైబ్రరీ అసిస్టెంట్ శారదా, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవితను మర్యాదపూర్వకంగా కలిసిన లకుమారపు మల్లయ్య

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలైన కల్వకుంట్ల కవితను తెలంగాణ జాగృతి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు లకుమారపు మల్లయ్య మంగళవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ సమస్యలపై కవితకు తెలియజేశారు. సానుకూలంగా విన్న కవిత మాట్లాడుతూ త్వరలో నల్లగొండలో జరిగేటువంటి తెలంగాణ జాగృతి సమావేశాలకు హాజరుకావాలని లకుమారపు మల్లయ్యను కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఆర్డీవో రమణారెడ్డి తో కలిసి ప్రారంభించిన కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి**

**దేవరకొండ నీలగిరి వార్త**

రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు పండించిన ప్రతిగింజను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండలంలోని చిన్న అడిచర్లపల్లి , పెండ్లిపాకల లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను దేవరకొండ ఆర్డీవో రమణ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పడి నుంచి రైతు లకు గిట్టు బాటు ధరలు అందించేలా ప్రతి గింజ కోనేలా చర్యలు తీసుకో వచ్చు రైతులు దళారుల పాలు పడకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు .ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రమణ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో కొండమల్లేపల్లి తాసిల్దార్ నరేందర్, సీఈఓ తిరుపతిరెడ్డి, జానకి రాములు , డిటి మొహమ్మద్ ముబీన్ , అగ్రికల్చర్ ఆఫీసర్ లు పిఎసిఎస్ అశోక్ రెడ్డి, గ్యార శ్రీనివాస్, భానువత్ రాజు, అమర్ సింగ్, చిలుకమర్రి డైరెక్ట్ యాదగిరి రెడ్డి, స్థానిక సర్పంచ్ లు మరియు మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ రాములు , రైతులు పాల్గొన్నారు.



# స్కూల్ డ్రైవర్లు స్కూల్ విద్యార్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలి : మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 4**

మిర్యాలగూడ, పరిసర ప్రాంత పాఠశాల విద్యార్థులను గమ్యం స్థానాలకు చేర్చే బస్సు డ్రైవర్ల నుద్దేశించి డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఇళ్ల నుంచి తీసుకు వెళ్లేటప్పుడు గాని, పాఠశాల నుంచి ఇంటికి తీసుకెళ్లేటప్పుడు గాని అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని,విద్యార్థుల పట్ల మిస్ బిహేవ్ చేసిన వారి విషయంలో కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రతి పాఠశాల నియమ నిబంధనలు, రవాణా సౌకర్యానికి సంబంధించి బస్సుకు పూర్తి ఫిట్నెస్ తో ఉండాలని పిల్లల భవిష్యత్తుతో ఆడుకో రాదని బస్సు డ్రైవర్లకు, పాఠశాల యాజమాన్యంను హెచ్చరిస్తూ వారి బాధ్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు.




# నర్సింహాపురం గ్రామంలో నేడు ఉచిత వస్త్రధానపంపిణీ కార్యక్రమం

**గత14 సంవత్సరాలుగా దాతల సహకారం**

**మరువలేనిది "సామాజీకకార్యకర్త**

**డాక్టర్ వేమూరి సత్యనారాయణ.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 4**

మునగాల:మండలపరిధిలోని నరసింహపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగే శ్రీ కోదండరామస్వామి తిరు కళ్యాణం పురస్కరించుకొని శ్రీ కోదండరామ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో గడిచిన 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ వార్షికోత్సవ సందర్భంగా. నరసింహపురం గ్రామం తో పాటు చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాల నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు వికలాంగులకు మహిళలకు. దాతల సహకారంతో ఉచిత వస్త్రధాన కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇప్పటికే వివిధ గ్రామాల్లో ఉన్న. లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు. సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగే కళ్యాణాన్ని పురస్కరించుకొని గడిచిన 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో ఈకార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసినట్టు. గత 15 ఏళ్లుగా ఇట్టి కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కేవలం ఇప్పటికే గుర్తించిన సభ్యులకు మాత్రమే. ఉచిత వస్త్రాలు పంపిణీ చేస్తామని అలాగే ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధికారులను మరియు సినీ ప్రముఖులనుఆహ్వానించినట్లు డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

**తన పుట్టినరోజు సందర్భంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన డాక్టర్ సుధీర్ కుమార్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన మన అమ్మ హాస్పిటల్ ఎండీ, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం డాక్టర్ సుధీర్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా తాను చదువుకున్న నూతనకల్ మండలం ఎర్ర పహాడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రూ.50 వేల విలువ ప్యూరిఫైడ్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి మాట్లాడారు. తన పుట్టినరోజు సందర్భంగా తాను చదువుకున్న పాఠశాలపై మమకారంతో విద్యార్థుల కొరకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందన్నారు. తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూతని అందించాలని కోరారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూపలక్ష్మీ, దాచేపల్లి అంజయ్య, పాఠశాల హెచ్ఎం అనంతుల కళావతి, టీచర్లు భాగ్యలక్ష్మీ, సవీందర్ రెడ్డి, ఏఏపీసీ చైర్ పర్సన్ ధర్మారపు వెంకటమ్మ, కొమ్మనబోయిన అనిల్, అనంతుల బిక్షపతి, శ్రీను, నాగలింగం, అశోక్, నాగిరెడ్డి, వెంకన్న, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యూసఫ్ గూడ లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసుఫగూడ నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఏర్పాటు చేసిన మైనారిటీ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క , మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,ఏఐసీసీ సభ్యులు సంపత్ కుమార్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్జ్ ప్లే స్కూల్ నందు ఘనంగా హాలోవెన్స్ డే వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలోని కిడ్జ్ ప్లే స్కూల్ నందు హాలోవెన్స్ డే (దయ్యాల దినోత్సవం) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ పిల్లలకు సహజంగా దయ్యాలంటె భయం వుంటుందని, పెద్దలు వారికి దయ్యాల కథలు చెప్పి భయపెడతారని అన్నారు. దయ్యాల పట్ల చిన్నారులకు భయం పోగొట్టడానికి ప్రపంచవ్యాప్తంగా హాలోవెన్స్ డే ను స్కూల్స్, కాలేజ్ లలో ఘనంగా నిర్వహిస్తారని, మన సూర్యాపేట లో హాలోవెన్స్ డే ను స్థానిక విద్యానగర్ లోని కిడ్జ్ ప్లే స్కూల్ నందు చిత్ర విచిత్ర వేషదారణతో, జంతువులు, పుష్పాలు, కార్టున్ చిత్రాల వేషధారనతో చిన్నారుల ప్రదర్శనతో అలరించారని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన స్కూల్ కరస్పాండెంట్ ఉజ్వల్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉజ్వల్, ప్రిన్సిపల్ నిత్య, ఉత్తేజ్, స్కూల్ ఇన్చార్జ్ కే.స్వప్న, టీచర్లు పరిపూర్ణ, అనూష, శిరీష, కార్తిక తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. రంగురంగుల వేషాలు, చిన్నారుల హావభావాలు, మధురమైన నవ్వులు స్కూల్ ప్రాంగణం మొత్తాన్ని ఆనందభరితంగా మార్చాయి.



# వరదల వల్ల నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేసి సమర్పించాలి

**తాత్కాలిక మరమ్మతులు, శాశ్వత పనుల వివరాలు రెండు రోజుల్లో సమర్పించాలి. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరదల వల్ల నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇటీవల జరిగిన భారీ వర్షాల వల్ల జిల్లావ్యాప్తంగా వాటిల్లిన నష్టంపై వివరాల నమోదు పురోగతి, పునరుద్ధరణ కు చేపట్టాల్సిన తాత్కాలిక, శాశ్వత పనులు, రూపొందించాల్సిన జిల్లా, మండలాల సమగ్ర ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల వల్ల పంటలు, ఆస్తులు, మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాల వివరాలను వెంటనే నమోదు చేసి సమర్పించాలని అన్నారు. పునరుద్ధరణకు తాత్కాలిక, శాశ్వత మరమ్మతు పనుల వివరాలను రెండు రోజుల్లోపు సమర్పించాలన్నారు. అలాగే భవిష్యత్తులో ముంపు సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వానికి సమర్పించుటకు జిల్లా, మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, వ్యవసాయ, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, విద్యుత్, రెవెన్యూ, మునిసిపల్, పశు సంవర్ధక, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టిన రైతులే ఆరుగాలం శ్రమించి పండించిన పంట నేలమట్టం అయ్యాయి

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పట్టణ కేంద్రం లో లింగం ఎల్లమంద అనే రైతు తనని ప్రభుత్వం ఆదుకోవాలని అంటూ తక్షణమే అధికారులను వేడుకుంటున్నాడు.అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి 18 ఎకరాల్లో వరి సాగు చేశినని కోత కోసే సమయానికి మొంథా తుఫాను ప్రభావంతో నష్టం వాటిల్లింధని ఆవేదన చెందుతున్నాడు. ఇప్పటికి వరకు వ్యవసాయ అధికారులు పంట నష్టంపై ఎలాంటి సర్వే చేపట్టలేదని అడిగితే పైనుండి మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదంటున్నాలని వాపోయాడు.

**రైతన్న ఆవేదన బోనస్ ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయలేదు.**

మొంథా తుఫాను కారణంగా రైతులు సర్వం కోల్పోయారు ఎక్కడ చూసినా పంటలు నేలమట్టం అయ్యాయి. పంట నష్టం అపారంగా జరిగితే ప్రభుత్వం తమకు చేసి చూపిస్తుంది ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా ప్రజా పాలన అంటే రేవంత్ సర్కార్ ప్రభుత్వానికి రైతులపై ఉన్న చిత్తశుద్ధి ఉంటే రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు...



# బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

వర్చువల్ గా నిర్వహించిన

సమావేశం పాల్గొన్న కమిషనర్.

**రంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగరంలో బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్ ఐ యు ఏ ప్రతినిధులకు సూచించారు.మంగళ వారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ ఐ యు ఏ) వారు నిర్వహించిన వర్చువల్ సమావేశం లో కమిషనర్ ప్రధాన కార్యాలయం నుండి పాల్గొని ప్లాంట్ ఏర్పాటు కు తగు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరం లో 100 టి పి డి సామర్థ్యం తో బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇందుకు సంబంధించి గతం లో నగరం లో చెత్త సేకరణకు చెందిన సమాచారం అందజేశామని, ఎన్ ఐ యు ఏ వారు నగరం లో క్షేత్ర స్థాయి లో వాస్తవ శానిటేషన్ స్థితి గతులను కూడా అధ్యయనం చేశారని, ఇందుకు సంబంధించి చెత్త సేకరణ విధానాలు? చెత్త తరలింపు పద్ధతులను సమగ్రం గా అధ్యయనం చేసిన నేపథ్యం లో ప్లాంట్ ఏర్పాటు అవసరమైన సామాగ్రి సమకూర్చుకొని ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ వారికి సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఎన్ ఐ యు ఏ సభ్యులు అనురీత, దీప్తి ప్రతి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




# పోతన నగర్ వైపు భద్రకాళి చెరువు కట్టను పరిశీలించిన మేయర్ కమిషనర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగర మేయర్ గుండు సుధారాణి , నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి, వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను పరామర్శించి, స్థానికంగా ఉన్న నాలా స్థితిగతులు మరియు భద్రకాళి చెరువు కట్ట పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.గతంలో చెరువు కట్ట తెగిన దృష్ట్యా, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు పటిష్ట చర్యలు తీసుకోవాలని మేయర్ ఇంజినీరింగ్ శాఖ బల్దియా అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ స్థానికం గా ఉన్న లోతట్టు ప్రాంతాలను నేరుగా పరిశీలించి బాధితులతో మాట్లాడి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా భరోసా కల్పిస్తూ వరద రాకుండా చర్య లు తీసుకుంటున్నామని అక్కడే అధికారులతో మాట్లాడి వరద ముంపు కు గురికాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మేయర్ తెలిపారు.అనంతరం పోతన నగర్ నుండి ప్రవహించే నాలా స్థితి గతులను భౌతికం గా మేయర్ కమిషనర్ లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ రవికుమార్, ఇరిగేషన్ అధికారులు, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక గుర్తింపు గౌరవం నాయి బ్రాహ్మణులకు దక్కాలి

## ఎన్ బిఎస్ ఎస్ ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**నవంబర్ 4:**

తరతరాలుగా సమాజ సేవే లక్ష్యంగా కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన ఐడి కార్డులతో పాటు రేట్ల పట్టికను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనాదిగా వస్తున్న కులవృత్తిని సమాజ సేవలో భాగంగా జీవనోపాధి కొరకు మాత్రమే నాయి బ్రాహ్మణులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కానీ ఆర్థిక సంపాదనే ధ్యేయంగా కొన్ని కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణుల చేతుల్లో ఉన్నటువంటి కులవృత్తులను కొల్లగొట్టి, వ్యాపారం ఎవరైనా ఎక్కడైనా చేయవచ్చు అనే కుటిల బుద్ధితో వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటన్నింటినీ ఎదుర్కోవటానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్పోరేట్ శక్తులు చేసేది వ్యాపార దృక్పథమే కానీ సమాజానికి మేలు చేసేదిగా ఉండదని, ప్రజలు కూడా గమనించాలని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి కార్యాన్ని కూడా స్వయాన ఇంటికి వెళ్లి సేవలు అందిస్తారని అందుకే నాయి బ్రాహ్మణులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులందరికీ షాపు షాపుకి



రేట్ల పట్టిక, షాపులలో పనిచేసే వారికి యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన సంఘ ఐడీ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు, నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస రావు, సంఘ సభ్యులు, నగర ఉపాధ్యక్షులు శ్రీరాముల విజయ్, నగర సహాయ కార్యదర్శి సురభి సందీప్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి, వరంగల్ క్రాస్ రోడ్డు అధ్యక్షులు మాదాపూర్ సైదులు, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రియేంబర్స్ మెంట్ బకాయిలు విషయంలో మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రభుత్వం విధ్యార్థుల ఫీజు

బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రైవేట్ కళాశాలల బంద్ కు బీసీ

సంక్షేమ సంఘం మద్దతు

బీసీ సంక్షేమ సంఘం వరంగల్

జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్

ముదిరాజ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు చేస్తున్న బంద్ కు వరంగల్ జిల్లాలో బీసీ సంక్షేమ సంఘం మద్దతు ఉంటుందని వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా నర్సంపేటలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్పులు గత నాలుగు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడమే కాక గత నెలలో అసెంబ్లీ సాక్షిగా కళాశాలలకు, విద్యార్థులకు ఇచ్చిన మాట నిలుపుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రాక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్యార్థులు కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాల పైన ఆధారపడి చదువు



తున్న విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు. విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డ్యాగల శ్రీనివాస్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థలు చేస్తున్న కళాశాలల బంద్ కు వరంగల్ జిల్లాలో మా సంపూర్ణ మద్దతు ఉంటుందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా నాయకులు బోనగాని రవీందర్ పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మోర్తాల రాంరాజ్, కందికొండ సురేష్, బోళ్ల రవీందర్, బిక్షపతి, శేషు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి

మహాసభల లోగో

ఆవిష్కరించిన ప్రొఫెసర్

కాత్యాయని విద్మహే.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

10,11,12 తేదీల్లో జరిగే %ాణూఖ% రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో మహాసభ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి డి ఎస్ యు రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు,ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ చారిత్రాత్మక పోరాట వారసత్వం ఉన్న పి డి ఎస్ యు రాష్ట్ర మహాసభలు ఉద్యమాల కేంద్రం వరంగల్ జిల్లాలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్య పేదలకు మరింత దూరం అవుతు ఒదన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందకుండా ప్రభుత్వాలు తమ విధానా లనురూ పొందించుకుంటున్నాయన్నారు. పాలకులు కార్పొరేట్, పెట్టుబడే దారులకు ఊడిగం చేసేందుకే ప్రభుత్వా లను నడుపు తున్నాయన్నారు ప్రభుత్వ విద్యారంగం ధ్వంసం అవుతుందని అనేక పాఠశాలలు కళాశాలలు యూనివ ర్సిటీలు మూసివేత గురి అవ్వడమే దీనికి తార్కాణం అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోనే ఉన్న చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ ప్రైవేటుప రం అయ్యాయని, విద్యారంగాన్ని కూడా పూర్తిగా ప్రవేట్ పరం చేసేందుకు నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకొ చ్చిందన్నారు. దీంతో దేశంలోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో కోర్స్ ఫీజులు ఎగ్జామినేషన్ ఫీజులు పెరిగి ఆర్థిక భారం తో విద్యార్థులు ఉన్నత చదువులకు దూ రం అవుతున్నారన్నారు. విద్యార్థుల మెదలను కలుషితం చేయడం కోసం పాఠ్యాం శాల్లో మూఢనమ్మకాలను,మతోన్మాదం ను చెప్పిస్తుందన్నారు. ఎన్సీఈఆ ర్టీ పాఠ్యాం శాల్లో గాంధీని చంపిన గాడ్సే పాఠాలను తీసివేయడం చరిత్ర వక్రీకరణ లో భాగమే అన్నారు. ప్రపంచంలో వివిధ దేశాల్లో విద్యార్థులు యువకులు విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పో రాటాలు నడుస్తున్నాయన్నారు. విద్యార్థు ల పోరాటాలతో ఆఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశ్ శ్రీలంక నేపాల్ లాంటి దేశాల్లో ప్రభుత్వాలే కూలిపోయాయని అన్నారు. అంతర్జాతీయ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తితో దేశం




విద్యార్థిలోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, రంగవల్లి కోలాశంకర్, దుస్సా చేరాలు లాంటి ఎందరో విద్యార్థి అమరవీరుల త్యాగంతో పురుడోసు కున్న %ాణూఖ% సంస్థ విద్యార్థుల ఉద్యమా న్నీ తీవ్రతరం చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ అధి కారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కనీసం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబ ర్స్మెంట్ స్కాలర్షిప్ కూడా విద్యార్థులకు ఇవ్వకుండా మొండిగా వ్యవహరిస్తుం దన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు డిసెం బర్ 10 10న ఆర్ట్స్ కాలేజ్ ఆల్టోరియం ముందు బహిరంగ సభ,11 ,12 తేదీల్లో అబ్బూస్ ఫంక్షన్ హాల్లో జరిగే ప్రతినిధుల సభలను జయప్రదం చేయాలని విద్యా ర్థులకు, మేధావులకు, ప్రజాస్వామ్యవాదులకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమం లో పి డి ఎస్ యు జాతీయ నాయకులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, డాక్టర్ రాజేష్, పి డి ఎస్ యు వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్,సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పి.డి. ఎస్.యూ మాజీ నాయకులు బాలరాజు, బండి కోటేశ్వర్,అనిల్ రాజేష్, ప్రకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు

పత్తి మార్కెట్ కు

తీసుకురావద్దు

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**నవంబర్4:**

ఈనెల 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో మంగళవారం పత్తి కొనుగోలు పై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి ఇప్పటి వరకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నవంబర్ 6వ తేదీన బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో నవంబర్ 6వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, అదే విధంగా ఖమ్మం, ఏన్కూరు మార్కెట్ యార్డులకు పత్తి తీసుకొని రావద్దని రైతులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మధిర



మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బి. గంగా రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ లు, కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు, సీసీఐ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ ఏడిఏ వాసవి రాణి, ఆరెంపుల జి. ఆర్.ఆర్. కాటన్ ఇండస్ట్రీస్ గోడవర్తి శ్రీనివాస్, తిరుమలాయ పాలెం శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ కృష్ణమూర్తి, తల్లాడ స్టేబుల్ రిచ్ కాటన్ ఇండస్ట్రీస్ దర్గయ్య, మధిర మంజిత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ రాందేవ్ శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటల నష్టం వివరాలను త్వరగా నమోదు చేయండి

**దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్. ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు, వంతెన, వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్ల మరమ్మతు పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో పంట నష్టం, రోడ్ల నష్టం పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ సుమారుగా అర కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో వేసిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎంత మేరకు నష్టం జరిగిందని వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి జరిగిన పంటల నష్టం గురించిన వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో దెబ్బతిన్న పంటల వివరాల నమోదు చేస్తున్న సమాచారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వే నంబర్లు, రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయాలన్నారు. అక్కడినుండి ముప్పారం గ్రామానికి చేరుకొని గ్రామంలో దెబ్బతిన్న పంటలు, రోడ్లను



పరిశీలించారు. గ్రామంలో తీవ్రమైన వరద ధాటికి రోడ్లు బాగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. వరదలతో పశు సంపదకు జరిగిన నష్టం గురించిన వివరాలను కలెక్టర్ కు తెలియజేశారు. వరద తాకిడికి సుమారు 450 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోయిన వివరాలను తెలియజేశారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు జరిగిన నష్టం గురించి తెలుసుకున్నారు. స్థానిక చెరువు నుండి వచ్చిన వరద నీటితో దెబ్బతిన్న రోడ్లను, పంట నష్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని , అందుకు సంబంధించిన ప్రతిపాదిత అంచనాల నివేదికను అందజేయాలని పంచా యతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని , రిజర్వాయర్ కెపాసిటీ, అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థ్యం, ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, డిఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొ న్నారు.

# చిన్న వయసులో పెద్ద మనసు

**విద్యార్థులు దాచుకున్న కిడ్డీ బ్యాంకు డబ్బులతో. వరద ముంపు ప్రాంత చిన్నారులకు బిర్లా ఓపెన్ మైండ్స్ చిన్నారులు స్నాక్స్ పంపిణీ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పిల్లలు దాచుకున్న డబ్బుతో నిరాశ్రయులకు వస్తువులు పంపిణి చేశారు. 28 వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమారుడు 10 వ తరగతి చపువుతున్న విద్యార్థి తలాంక్ భువన్ తన తోటి విద్యార్థులతో కలిసి ఎన్టీఆర్ నగర్లో నీటమునిగిన కుటుంబాల కు పాలు, బ్రెడ్, స్నాక్స్ బిస్కెట్ ప్యాకెట్స్ బూస్ట్ హార్లిక్స్ చాక్లెట్స్ మూన్దాల్ మిక్సర్ ప్యాకెట్స్ లాంటి వర్తు 80 రూపాయలు వస్తువులు 140 ప్యాకెట్స్ మంగళవారం పంపిణీ చేశారు. పిల్లలు చేస్తున్న పంపిణి కార్యక్రమాన్ని స్థానిక కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిర్లా ఓపెన్ మైండ్స్ 10 క్లాస్ గందె తలాంగ్ భువన్ పెల్లి షణ్ముఖ, పిన్న విహారి కృష్ణ, దయ మంచన సాంబావ్, రాజేష్, రాము, అఖిల్, కళ్యాణ్, శివ విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు....

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి డీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించారు... ఆచర్లగూడెం, అనాసాగరం దాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతులని ఇబ్బంది పెట్టకుండా చూడాలని అన్నారు.. వర్షాలు వస్తున్నాయి కాటా ఆయన వెంటనే లారీల తో పంపించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కూసుమంచి ఏ డి ఏ సతీష్ ఏవో రాధ ఏ ఈ ఓ అరవింద్ రైతులు గొడవర్తి నాగేశ్వరరావు ఎస్.కె మదర్ పాపినేని వెంకటనారాయణ మేళ్లచెరువు నాగేశ్వరావు చిలక పత్తి వీరబాబు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు...



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నెమరు వేసుకున్న పాత జ్ఞాపకాలు , తీపి గుర్తులు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

50 వసంతాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం స్టేషన్ ఘనాపూర్ మండల్ ఇప్పగూడెం గ్రామం కు చెందిన1974 నుండి 1978 వరకు విద్యనిభ్యసించిన పూర్వ విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొని 50 వసంతాల సమ్మేళనం విజయవంతం చేశారు. ఆదివారం హైదరాబాదులోని ఉప్పల్ఎస్వీఎం ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఇందులో ఎందరో మహానుభావులు. వివిధ రంగాలలో స్థిరపడ్డ వారు, ఇంజనీరింగ్, డాక్టర్స్, టీచర్స్, అడ్వకేట్స్, వ్యాపార వాణిజ్య వర్గాలలో స్థిరపడి చిన్ననాటి జ్ఞాపకాలను, అనుభూతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు అందర్నీ ఒక్క తాటిపైకి తీసుకొని వచ్చేందుకు నిర్వాహకులు కొల్లూరు కృష్ణమూర్తి, మెజీషియన్ జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి నరసింహారెడ్డి, మంతెన యాకయ్య, ఆకుల రవీందర్, రెండు నెలల నుండి విశేష కృషిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 200 మంది పూర్వ విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య 50 వసంతాల వేడుకలను ఆటపాటల మధ్య ఘనంగా నిర్వహించుకుని ఒకరి భావాలు మరొకరు నెమరు వేసుకొని బాధాతప్త హృదయంతో ఎవరి స్వస్థలంకు వారు చేరుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో డాక్టర్ బి రమేష్ కుమార్, భాస్కర్ రెడ్డి కె.నర్సింహా రెడ్డి, దార్నాఅదిలక్ష్మి, జె.సువర్ణ, సముద్రాల రోహిణి మిత్రబృందం,. 1974 నుండి1978 పూర్వ విద్యార్థులు పాల్గొని విజ



యవంతం చేశారు. ప్రత్యక్షంగా.. పరోక్షంగా అందరి సహకారంతో ప్రోగ్రాముని చాలా గ్రాండ్ గా జరుపు కున్నారు. మొదటి సమావేశం లో గురువులను సన్మానిం చుకున్నారు.,రెండవ సమావేశంలో 5.5 లక్షలతో ఇప్పగూడెం గ్రామంలోని మదనపూరి వేణుగోపాల స్వామి దేవాలయాన్ని దాతల సహకారం తో అభివృద్ధి పనులు నిర్వహించి నాము. మేజీషియన్ శ్రీనివాస్ రెడ్డి యాంకరింగ్ ఈ ప్రోగ్రామ్ కి ముఖ్య హైలెట్..ప్రోగ్రామ్ వారం రోజుల ముందు నుండి వాట్సాప్ ద్వారా మిత్రులందరికీ మెదడుకు మేత.. రక రకాల ప్రోగ్రామ్స్ నిర్వహించి... గెలిచిన వారికీ ఎన్నో బహుమతులు ప్రధానోత్సవం చేశారు.విడిపోయి.. కలుసుకున్న మనం ఇక ముందు కూడా ఒకే కుటుంబంలా కలిసి ఉందాం అని ప్రతిజ్ఞ చేసుకుని బాధా తప్త హృదయంతో వీడుకోలు తీసుకున్నారు.

# ప్రధాన రహదారిని ఆక్రమించిన వ్యాపారాలు నిర్వహిస్తున్న షాపులను తొలగించాలి

**వరుస ప్రమాద సంఘటలతో ప్రాంత కాలనీవాసుల ఆందోళన. స్థానిక మామునూరు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కి వినతి పత్రం అందజేసిన స్థానిక ప్రాంత కాలనీ వాసులు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




వరంగల్ 43 వ డివిజన్ నాయుడు పెట్రోల్ పంప్ సర్కిల్ నుండి తిమ్మాపూర్ క్రాస్ రోడ్ వరకు వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిలో జరుగుతున్న వరుస ప్రమాదాల గురించి శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు మంగళవారం మామునూరు సీఐ ని కలిసి రోడ్డుకు ఇరువైపుల ఉన్న షాప్స్ ముందు రోడ్డును ఆక్రమించి షాపులవారు వ్యాపారాలు కొనసాగిస్తున్నారని అందువల్ల రవాణాకు అసౌకర్యం కలిగి పెద్దఎత్తున రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు ఆందోళన చెందుతూ ఎస్ హెచ్ ఓ మామునూర్ కి వినతి పత్రం అందించి వివరించారు. ఈ విషయం పై సీఐ సానుకూలంగా స్పందించి త్వరలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపారస్తుల వల్ల ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు సత్యసాగర్ సత్యసాయి నగర్ వాసి తరగల శ్రీధర్ రెండు కాలనీల వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారు

**వరంగల్ నగర వరద ముంపు బాధితులకు బాసటగా ట్రాన్స్ జెండర్ పుష్పిత లయ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలో ఇటీవల కురిసిన తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. బల్దియా కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న 29వ డివిజన్ పరిధిలోని పోతన నగర్, పోతన బైపాస్ రోడ్డు లో ప్రాంతము పూర్తిగా ముంపుకు గురైనది. ఈ ప్రాంతంలో భారీగా వర్షం కురిస్తే చాలు ఈ ప్రాంతం లోని ఇండ్లకు నీళ్లు చేరుతుంది. మంగళవారం ముంపు ప్రాంత వాసులతో కలిసి ఆ ప్రాంత వాసి ట్రాన్స్ జెండర్ సామాజికవేత్త పుష్పత లయ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామన్నపేట ప్రాంతంలోని పోతన నగర్ బైపాస్ రోడ్డు ప్రాంతాలు గత ఐదు సంవత్సరాల నుండి భారీ వర్షాలతో ముంపునకు గురవుతున్నాయని అంతకు పూర్వము హంటర్ రోడ్డు లోని బొంది వాగు, 11 మోరీ నీళ్లు భద్రకాళి చెరువులోకి పోయేవి. గత పాలకులు అభివృద్ధి పేరిట ట్యాంక్బండ్ నిర్మాణం చేపట్టి కలవట్ల వెడల్పు తగ్గించి నీళ్లు పోయే మార్గాన్ని కుదించడంతో నీళు పోయే మార్గం లేక వాటి పరిసర ప్రాంతాలైన పోతన నగర్ పోతన నగర్ బైపాస్ రోడ్డు కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. ఈ ప్రాంతపు ప్రాతినిత్యం వహిస్తున్న మేయర్ కుండు సుధారాణి వల్ల కూడా ఈ ప్రాంతానికి ఒరిగిందేమీ లేదని అన్నారు. ముంపుల గురవిన సందర్భాలలో నాయకులు వచ్చి ఆ ప్రాంత ముంపు బాధితులకు ప్యాకేజీలు ప్రకటించి తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నారనీ. మొన్న కురిసిన భారీ వర్షాలు కారణంగా మళ్లీ ఈ ప్రాంతము ముంపునకు గురై ఇంట్లోకి నీరు చేరి ఇంట్లో సామాను బట్టలు బియ్యం ఫ్రిజ్లు



నీళ్లలో తడిసి ముద్దయ్యాయని ఈ ముంపు ప్రాంతాలను సీఎం పర్యటించిన ప్రజలకు న్యాయం జరగడం లేదని న్యాయం అందించడంలో ఈ ప్రాంతా నాయకులు వైఫల్యం చెందారని. వరంగల్ మహా నగరం కు సంబంధించిన ఎమ్మెల్యేలు నలుగురు తో పాటు ఎంపీ పూర్తి వైఫల్యం చెందారు వారికి పరిపాలన చేతకాకపోతే తప్పుకోవాలని ముంపు నివారించడంలో వైభవించినందుకుగాను వారికి చీర, గాజులు, పసుపు కుంకుమలు వారికి పంపిస్తానని మీడియా సమావేశంలో ఆమె అన్నారు.ఇప్పటికైనా పాలకులు అధికారులు ఈ ప్రాంతంపై శ్రద్ధ వహించి దీర్ఘకాలిక ముంపు నివారణ చర్యలు చేపట్టి ఈ ప్రాంత వాసుల కన్నీటి బాధలు తీర్చాలని ఆమె అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆమె వెంట కాలనీ ప్రాంత వాసులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయం ఆవరణలో

**కొబ్బరినీళ్ల అమ్మకాలపై వస్తున్న ఆరోపణల మీద. ఈవో రామల సునీతకి లిఖితపూర్వక సంజాయిషి పత్రం అందజేసిన కాంట్రాక్టర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



భద్రకాళి ఆలయంలో కొబ్బరి నీళ్లు అమ్మకాలపై వివిధ వార్తాపత్రికలో ప్రచురితమైన కథనాల పై స్పందిస్తూ భద్రకాళి దేవస్థాన ఆలయ ఈవో రామాల సునీత దృష్టికి తీసుకెళ్లిన బోర్డు సభ్యులు తోనుపునూరి వీరన్న ఓరుగంటి పూర్ణ ఈ విషయంపై స్పందించిన ఆలయ ఈవో తక్షణమే ఆలయ సూపరిండెంట్ క్రాంతికుమార్ చే టెండర్దారుడైన రమేష్ ను ఆలయ కార్యాలయానికి పిలిపించి వివరణ కోరగా రమేష్ ఇకపై ఇలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకుంటానని తన టెండర్ను రద్దు చేయవద్దని ఆలయ ఈవో సునీత ని కోరినారు ఈవో సునీత మాట్లాడుతూ కొబ్బరికాయలు కొట్టే టెండర్ మాత్రమే మీకు ఇచ్చామని కొబ్బరి నీళ్లు అమ్ముకునే అధికారం నీకు ఇవ్వలేదని హెచ్చరించారు ఇకనుండి ఆలయంలో కొబ్బరి నీళ్ల అమ్మకాలు నిలిపివేయాలని అలాగే కొబ్బరి నీళ్లు అమ్మకాలను పై వచ్చిన కథనానికి టెండర్దారుడు రమేష్ కి 15 000 రూపాయలు పెనాల్టీ విధిస్తూ ఒకవేళ తిరిగి మళ్ళీ కొబ్బరి నీళ్లు అమ్మకాలు మళ్లీ మొదలు పెడితే టెండర్లు రద్దు చేస్తామని ఇంకోసారి ఇలాంటి తప్పిదాలు జరగకుండా టెండర్దారుడు రమేష్ దగ్గర లిఖిత పూర్వకంగా లేక ను బోర్డు డైరెక్టర్ సమక్షంలో ఆలయ ఈవో గారికి అందజేయడం జరిగినది అలాగే ఈవో సునీత మాట్లాడుతూ ఆలయంలో టెండర్ నిర్వహిస్తున్న షాపు యజమానులు భక్తులతో మర్యాదగా నడుచుకోవాలని టెండర్ దారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మకాలు జరగాలని ఆలయ ఈవో ఆలయ సిబ్బంది టెండర్దారులకు సూచించారు.

# మరణ వార్త తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించిన

**వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో భాగంగా గిర్మాజిపేట్ చెందిన గోనెల వెంకట్రావు మరణ వార్త తెలుసుకొని వారి గృహానికి వెళ్లి కుటుంబ పరామ ర్శించి వారికి మనోధార్యాన్ని నింపి ఓదార్చిన వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# చామనపల్లి పాఠశాలలో స్వచ్ఛ నీటి ప్లాంట్ ప్రారంభం

## విమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సౌజన్యం.

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

స్విట్జర్లాండ్‌కు చెందిన ఎఫ్డిఎంఎఫ్ సంస్థ సౌజన్యంతో, విమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చామనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆర్.ఓ. ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి జమున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా స్వచ్ఛమైన తాగునీటి కోసం ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్, ఉపాధ్యాయులు బుర్ర నాగరాజు, శ్రీనివాస్, రమాదేవి తదితరులు జమునకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు

## ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ సంబరాలు

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజె) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ లోని ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం వజ్రోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు.

ముందుగా జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ కె. విక్రమ్ రావుకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే 28 రాష్ట్రాల తో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ లోని జర్నలిస్టుల సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజె కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ వస్తున్నదన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణం అమలు చేయాలి. జర్నలిస్టులకు అవసరమైన




సంక్షేమ పథకాలు అమలు చేయాలి. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గత సంవత్సరంన్నర కాలంగా అక్రిడేషన్లను పొడిగించడం సరికాదన్నారు. వెంటనే నూతన అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు, కొమ్ము గణేష్, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు శంకర్ రెడ్డి, సతీష్, జీవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా హైవే రోడ్లు మరమ్మతులు ఎక్కడ..

## ప్రమాదకరంగా మారిన గుంతలు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న అధికారులు

## ప్రజా నాయకుడు దుర్గామారుతి నేతకాని

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



చింతకుంట నుండి జగిత్యాల్ రోడ్డు వరకు బైపాస్ రోడ్ నేషనల్ హైవేమరమ్మతులు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని రోజున భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దుర్గం మారుతి ఆ రోడ్డును పరిశీలించడం జరిగింది.కరీంనగర్ బైపాస్ ఎన్టీఆర్ విగ్రహం నుండి పద్మనగర్ మానేరు స్కూలు వరకు చింతకుంట నుండి కొత్తపెల్లి జగిత్యాల రోడ్డు వరకు నేషనల్ హైవే 563,2009 సంవత్సరంలో రోడ్డు నిర్మాణం జరిగింది.అప్పటినుండి ఇప్పటివరకు రోడ్డు మరమ్మత్తులు నేషనల్ హైవే అథారిటీ వాళ్లు మన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ వాళ్ళు సంయుక్తంగా రోడ్ అభివృద్ధిని పర్యవేక్షణ చేయవలసిన అవసరం ఉన్న నేటి వరకు గుంతల తోటి అత్యంత ప్రమాదకరంగా తయారైన ఈ రోడ్డు పరిస్థితి చూడండి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రజల ప్రాణాలు రక్షించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

# రాజన్న సేవలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సుగుణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ దంపతులు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేముల స్వరూప కు దగ్గరుండి దర్శనం చెపించిన పట్టణ మహిళ కాంగ్రెస్ తోట లహరి అనంతరం మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల వల్ల తెలంగాణ మహిళా సోదరీమణులు చాలా ఆనందంగా ఉన్నారని రానున్న జూబ్లీ హిల్స్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని మహిళా మణుల సపోర్టుతో భారీ మెజారిటీతో గెలుపొందుతారని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు ఆమె వెంట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప వేములవాడ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛమైన నీటి కోసం జల్దిపల్లి గ్రామస్తులకు

## పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వాటర్ ప్లాంట్ వితరణ.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండల్ జల్దిపల్లి గ్రామానికి ఉచితంగా వాటర్ ప్లాంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని రాజకీయాలకతీతంగా సేవా కార్యక్రమాల్లో మరియు వాటర్ ప్లాంట్లు ఇస్తున్నానని మొట్టమొదటిసారిగా నాగిరెడ్డిపేట్ మండల్ లోని తాండూర్ గ్రామానికి ఇచ్చుమని వాటర్ ప్లాంట్ ఇవ్వడం పెద్ద విషయం కాదని దాని నిర్వహణ ఉండాలని తెలిపారు. జల్లిపల్లి గ్రామానికి వాటర్ ప్లాంట్ రావడానికి కారణం ఎల్ఐసి ఏజెంట్ రమేష్ గత రెండు సంవత్సరాలుగా తమ గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎంతో కోరాడని ఈ ప్లాంట్ నిర్మాణానికి రమేష్ కృషి ఎంతైనా ఉందని కానీ ప్రజలు నిర్వహణ పర్యవేక్షణ వాటర్ ప్లాంట్ పైన ఉండాలని పైడి ఎల్లారెడ్డి కోరారు.




# న్యాయవాదుల సమస్యలను పరిష్కరించే వారికే మా ఓటు

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఈసారి పనిచేసే వారికే పట్టం

## వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వారికే డిసెంబర్ లో జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించడం జరుగుతుందని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు మంగళవారం బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ ప్రచారంలో భాగంగా వేములవాడ బార్ అసోసియేషన్ హాల్ కు విచ్చేసి తనకు మద్దతు తెలిపి గెలిపించినట్లయితే న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గతంలో బార్ కౌన్సిల్ మెంబర్లుగా గెలుపొందినవారు న్యాయవాదుల సమస్యలను పట్టించుకోలేదని, కనీసం బార్ కౌన్సిల్ కు వెళ్ళిన సందర్భంలో కూడా పలకరించిన దాఖలాలు లేవని చాలా సమస్యలతో న్యాయవాదులు సతమతమవుతున్నారని న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన జిఎం రాధాకృష్ణ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని సందర్శించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఆలయ పరిసరాలలో పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతు విద్యార్థులు తమ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, డీ.జీ.ఎం ఈ అండ్ ఎం దూప్ సింగ్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్, సివిల్ ఎస్.ఈ రాము, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, పర్యావరణాధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ ప్రవీణ్, ఆలయ ప్రధాన అర్చకులు అనంతచార్యులు, సింగరేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో లింగంపేట్‌లో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం లింగంపేట్ గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది.ఉచిత వైద్య సేవలను ఈ క్యాంపును సుమారు 200 మంది గ్రామస్తులు వినియోగించుకున్నారు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

హైదరాబాద్‌లోని సుప్రసిద్ధ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషల్ హాస్పిటల్ నుండి ప్రత్యేక వైద్యుల బృందం హాజరై, ప్రజలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు, అవసరమైన మందులు, మరియు ముఖ్యమైన ఆరోగ్య సలహాలను ఉచితంగా అందించింది.ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆశయాలకు అనుగుణంగా, స్థానిక నాయకులు ఈ క్యాంపును నిర్వహించడంలో క్రియాశీల పాత్ర పోషించారు.ముందుండి నడిపించిన నాయకులు లింగంపేట్ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ మరియు సాయిరాం గోకుల్ (సాయిరాం యాదవ్) ఈ క్యాంప్‌ను పర్యవేక్షించి, విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించారు.సాయిరాం యాదవ్ క్యాంప్ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొని ప్రజలకు అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దిశా కమిటీ మెంబర్ రాజు, వహాబ్, పసివుద్దిన్, ఏం.ఎం.సి. చైర్మన్ రాజు, సొసైటీ చైర్మన్ దేవేందర్, దశరథ్, శివ లాల్, లింగం, మల్లన్న,ఎక్స్ జెడ్.పి.టి.సి. సంతోష్ రెడ్డి, ఎగ్స్ సర్పంచ్ లింగంపల్లి రాజయ్య.లింగంపేట్ సోషల్ మీడియా ఇంచార్జ్ నగేష్, యువజన విభాగం నాయకులు, మరియు ఇతర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిరాం యాదవ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్మోహన్ కు ప్రజల ఆరోగ్యం పట్ల ఉన్న నిబద్ధతకు ఉదాహరణ అని తెలియజేశారు. భవిష్యత్తులో శాసనసభ్యులు మదన్మోహన్ వారి ఆధ్వర్యంలో లింగంపేట్ లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని సాయిరా గోకుల్ తెలిపారు



# కళాకారుల విభాగాం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మూడవ కుమార్తె వివాహ రిషిప్షన్ వేడుకల్లో పాల్గొన్న కళాకారులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ టి యూఎఫ్ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి సరిత మూడవ కుమార్తె వివాహ వేడుకలకు మంగళవారం రోజున ఉదయం వరంగల్ కరీమాబాద్ లో జరిగినటువంటి రిసెప్షన్ వేడుకలకు ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ గడ్డం సుధాకర్ ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్ నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్ హనుమకొండ జిల్లా కన్వీనర్ కొలిపాక భాస్కర్ కాజీపేట మండల కన్వీనర్ నాగుల సుధాకర్ కాజీపేట మండల కో కన్వీనర్ నమిండ్ల భాస్కర్ కాజీపేట మండల సహాయ కన్వీనర్ దేవేందర్ ప్రణీత శ్రీనివాస్ మధు చారి జేమ్స్ మొదలగు కళాకారులు అందరు కూడా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు



# ఎంపీడీవో అధ్యక్షతన నాగిరెడ్డి లో ఇందిరమ్మ

## లబ్ధిదారుల మీటింగ్ త్వరిత గతిన నిర్మాణాలకు సూచన.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

నాగిరెడ్డిపేటలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది .లబ్ధిదారులకు ఇసుక గురించి మరియు ఇటుక గురించి అనుకూలమైన రేటు ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. మంజూరైన లబ్ధిదారులు కచ్చితంగా తొందరగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లలిత కుమారి ఎంపీ ఓ ప్రభాకర్ చారి మరియు కాంగ్రెస్ పార్టీ మండల వైఎస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఠాగూర్ ,మండల నాయకులు సాయ గౌడ్ ,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకటి శ్రీనివాస్ గౌడ్, మల్లేశం ,మరియు గ్రామ సెక్రెటరీ కార్తిక్ ,మరియు లబ్ధిదారులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ఎల్లారెడ్డి మండలంలో తడిసిన ధాన్యం పరిశీలించిన : డాక్టర్ పైడిల్లారెడ్డి

ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండాలో వర్షాలకు తడిసి, నిల్వ ఉంచిన ధాన్యాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పైడిఏల్లారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ధాన్యం రాశులు మొలకెత్తిన ధాన్యాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేశాడు, రైతుల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భారీ నష్టంతో రైతులు తీవ్ర ఆందోళనవరి కోతలు ముగిసి, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో కురిసిన వర్షాలకు వేలాది క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు ఆలస్యం, అకాల వర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం రంగుమారి, మొలకెత్తిందని, దీనివల్ల ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాల పేరుతో కొనుగోలు చేయదని రైతులు తమ ఆవేదనను డాక్టర్ పైడిఏల్లారెడ్డి ముందు వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి: డా. పైడిల్లారెడ్డిధాన్యం పరిశీలన అనంతరం డా. పైడిఏల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.రైతులు పండించిన పంట నష్టపోతే ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దారుణం. ఇప్పటికే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ తాండవాసులు ఎల్లారెడ్డి మండల బిజెపి అధ్యక్షుడు పెద్ద ఎడ్ల నరసింహులు ,బీజేవైఎం నాయకులు గణేష్ నాయక్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతిభ చాటుకోవాలి జిఎం రాధాకృష్ణ...

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా మంగళవారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. మణుగూరు నుంచి గోలేటి వరకు అన్ని ఏరియాల నుండి ఈ కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంబించారు. ఈ సందర్భంగా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతు సింగరేణి యాజమాన్యం కార్మికులు, ఉద్యోగుల కోసం సింగరేణి సంస్థ ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఆరోగ్య, శారీరక, మానసిక ఉల్లాసం కోసం ఈ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని మందమర్రిలో జరుగుతున్న అన్నారు. మందమర్రిలో కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు నిర్వహించడం పెద్ద సంఖ్యలో కళాకారులు పాల్గొనడం జరుగుతుందని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో కళాకారులందరూ తమ ప్రతిభను చాటుకోవాలని బహుమతులను గెలుచుకొని వారి వారి ఏరియాలకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన బృందాలు కోలిండియాలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని సింగరేణి సంస్థకు పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర సత్యనారాయణ, రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్ సీనియర్, డి.జాన్ వెస్లీ, సి.హెచ్ అశోక్, ఎం.నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్. రమేష్, ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కు పరామర్శ

వేములవాడ బిఆర్ఎస్ నాయకులు

ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి "తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మరణించగా హైదరాబాద్ లోని వారి స్వగృహంలో వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించిన వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



# టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్ హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని తెలంగాణ గురుకుల పాఠశాల (టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్) బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామీణ మండలం హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో ఈ శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను పరీక్షించారు. డాక్టర్ దివ్యశ్రీ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఆరోగ్య సిబ్బంది ముఖ్య పాత్ర పోషించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు ఏఎన్ఎం సృజన, ఆశా కార్యకర్త ఉమ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో ముదిగొండలో నూతన విద్యుత్ ఉపకేంద్రానికి స్థల పరిశీలన

**ముదిగొండ, నవంబర్ 4, నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక ఆదేశాల మేరకు ముదిగొండ మండల పరిధిలోని ఎడవల్లి గ్రామంలో ప్రతిపాదిత 33/11 కే.వి. విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు సంబంధిఒచిన స్థల పరిశీలన కార్యక్రమం మంగళ వారం నిర్వహించబడింది.స్థానిక సమాచారం మేరకు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధుల బృందం ఎడవల్లి గ్రామాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఉపకేంద్రం నిర్మాణానికి అనువైన భూమిని గుర్తించేందుకు గ్రామ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

**అధికారుల బృందం, ప్రజాప్రతినిధుల పర్యటన.**

ఈ కీలక పర్యటనలో విద్యుత్ శాఖ తరపున కేఎంఎం సివిల్ అదనపు అధికారి శ్రీనివాసరావు, సివిల్ సహాయక అధికారి సాంబయ్య, ముదిగొండ అదనపు అధికారి సత్యనారాయణ, సహాయక అధికారి రామకృష్ణ, ఉప ఇంజనీరు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. వీరికి మధిర నియోజకవర్గం ప్రాంతీయ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు తో పాటు స్థానిక నాయకులు భూక్య ధర్మానాయక్ ,దొంతగాని రామయ్య, గుంజులూరి వీరయ్య, పాదర్తి బాబు తదితరులు సహకరించారు.

**మెరుగైన విద్యుత్ సరఫరాకు భరోసా.**

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఈ కొత్త ఉపకేంద్రం నిర్మితమైతే ఎడవల్లి, ముదిగొండ మరియు చుట్టుపక్కల గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందే అవకాశం ఉందని స్పష్టం



చేశారు. విద్యుత్ సరఫరాలో ఉండే లోటుపాట్లు తొలగిపోయి, నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. గామ ప్రజలు ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపకేంద్రం ఏర్పాటుతో వ్యవసాయానికి ఉపయోగించే సాగు నీటి బోర్లు, గృహ వినియోగం మరియు చిన్న తరహా పరిశ్రమలకు సైతం విద్యుత్ సరఫరా గణనీయంగా మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఉపకేంద్రం నిర్మాణం త్వరలో పూర్తయితే, ముదిగొండ మండలంలో విద్యుత్ రంగంలో కొత్త శకం మొదలైనట్లేనని ప్రజలు భావిస్తున్నారు.

# రైతు సమస్యలపై ఉద్యమాలఉద్భృతం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

పత్తి రైతుల నుంచి కొనుగోలు

నిరాకరణ కై కాటన్ కార్పొరేషన్ ఆఫ్

ఇండియా (సిపిఐ) నిబంధనలు

పత్తి కొనుగోలుకు ఇన్ని ఆంక్ష లా? 7

క్వింటాల 8లోపు తేమశాతం కిసాన్

కపాస్ రిజిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్ లాంటి

కఠిన చర్యలు నిబంధనలు

ఎత్తివేయాలి విప్పలమడ క గ్రామంలో

ఘనంగా తెలంగాణ రైతుసంఘం

వైరా మండల మహాసభ

**నీలగిరి వార్త వైరా?**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళ వారం తెలంగాణ రైతు సంఘం వైరా మండల నాలుగో మహాసభ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రైతు మహాసభ లు ప్రారంభం సూచికంగా తెలంగాణ రైతు సంఘం జండా సీనియర్ రైతు నాయకులు నల్లమల కోటేశ్వరరావు ఎగరవేశారు తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మేడ సెరబంది అధ్యక్షతన జరిగిన మహాసభ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిపిఐ నిబంధనలో పత్తి రైతులను గోసపెడుతున్నారని అన్నారు ఎగరానికి 7 క్వింటాల పరిమితి 8 లోపు తేమశాతం కాపాస్ రిజిస్ట్రేషన్ పత్తి రైతులను ముప్పుతెప్పల పెడుతున్నారని పత్తి కొనుగోలు నిరాకరణ ప్రభుత్వం తీసుకొచ్చిన కఠిన నిబంధనలో ఎత్తివేసి ప్రభుత్వం ప్రకటించిన పెంతాల 8 110 రూపాయలు మద్దతు ధర కొనుగోలు చేయాలని డి మాండ్ చేశారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అధిక వర్షాలతో పత్తినానిత దెబ్బతింటుందని ఒకవైపు దిగుబడి తగ్గి రైతులు లబోదిబో అని అని అంటుంటే సీసీ నిబంధనలో పొందకుండా చేస్తున్నాయని నేను బంధాలను ఎత్తివేసి మద్దతు ధరకు ప్రభుత్వం పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అమెరికా పెట్టుబడి దారులు తమ దేశం నుంచి వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశానికి ఎగుమతి చేసే ందుకు భారతదేశంలో పండే ఆహార పంటలు పత్తి మొక్కజొన్న పంటలను దెబ్బతీసి కుట్ర చేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులను అమెరికా ప్రభుత్వ ప్రపంచ వాణిజ్య సంస్థలో కేసులు వేయటం ద్వారా ఇబ్బందులకు గురి చేస్తుందని అమెరికా వ్యవసాయ ఉత్పత్తిలో ఇండియా దిగుమతి చేసుకుంటే మనకి ఉరుతాడు అవుతుందని అన్నారు అమెరికా ఒత్తిడి మేరకే విద్యుత్ ప్రైవేట్ ఈ కారణ దిశగా అడుగులు వేసేందుకు అక్టోబర్ 9న విద్యుత్ సంస్కారంలో సర్కులర్ రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ లేకుండా పోతుందని అన్నారు మన దేశ వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ రైతుల ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారని గిట్టుబాటు ధర లేక రైతులు




ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఇటువంటి తీసుకొచ్చిన రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మూడు జిల్లాలు జనగాం జిల్లాలోని అమలు చేయుటకు సంకల్పించడం ద్వారా అనుకున్న ఫలితాలు సాధించలేనని దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడిలో పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ సక్రముగా అమలు కాలేదని రెండు లక్షల రూపాయల దాటిన రైతులకు రుణమాఫీ చేస్తామని ముందస్తుగా బ్యాంకులకు రుణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి నేడు మాట మార్చిన రైతులకు అన్యాయం చేసిందని ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా కౌలు రైతులు సాగులో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని వారికి అవసరమైన సబ్సిడీలు బ్యాంకు రుణాలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు రైతులకు నేటి వరకు ఉపయోగకరంగా లేదని సాగుభూమి కలిగిన ప్రతి రైతుకు పట్టాదారు పాసుపుస్తకం భూభారతిలో భాగంగా అందజేయాలని డిమాండ్ చేశారు అనుగుణంగా పంటలు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కోరారు మహాసభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చింత నిప్పుచలపతిరావు బాణాల శ్రీనివాసరావు మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు తోట నాగేశ్వరరావు మాజీ సర్పంచులు పోరుపల్లి కృష్ణారావు తుమ్మల జాన్ పాపయ్య తోటకూర బాబురావు ఎస్కేమోయుద్దీన్ నీటి సంఘం మాజీ చైర్మన్ గొల్ల వెంకటేశ్వరరావు సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మాగంటి తిరుమలరావు డైరెక్టర్ బాణాల కృష్ణమాచారి గాలి సాంబశివరావు రైతు మహిళ నాయకురాలు గాలి అరుణ ఎస్ కే మజీద్ బి రహీన గరేడపల్లి సుబ్బారావు ఎస్ కే జాన్మియా అప్పారావు తో పాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి ప్రజల కోసం ఏడుపాయల దుర్గమ్మను వేడుకున్న

ఎమ్మెల్యే మదన్ మోహన్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎమ్మెల్యే మదన్ మోహన్ మెదక్ జిల్లాలోని ఏడుపాయల దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. "ఎల్లారెడ్డి ప్రజలను చల్లంగా చూడాలని" అమ్మవారిని ఎమ్మెల్యే వేడుకున్నారు. అకాల వర్షాలు తక్షణమే ఆగాలని అమ్మవారిని ప్రార్థించారు.వర్షాల కారణంగా రైతుల ధాన్యం పాడవకుండా రక్షించాలని మొక్కుకున్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు 'అగ్ర ప్రధాన శక్తిని' అందించాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారి పరమేష్ మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌ఛార్జి బాలన్స్ సురేష్ సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగస్తులకుకార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు..

ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టిఎన్జీవో

జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కార్తీక మాసం సందర్భంగా తోటి ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగాల సమస్యలపై అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తోడ్పడుతూ ఉద్యోగస్తుల సమస్యలు పదవి విరమణ ఏదైనా నేనున్నా అని అంకితభావంతో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఉంటాడు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో క్రమశిక్షణ తో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి మంచి గుర్తింపు తెచ్చేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. హిందూ మతంలో పవిత్రమైనది కార్తీకమాసం విశిష్టత విష్ణు యోగ నిద్ర నుండి మేలుకొని మాసం కావటంతో ఈ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది.తులసి పూజ, దీపారాధన,నదిస్నానం,ఉపవాసం దాన ధర్మాలు ఆచారాలు ఉంటాయి అందరూ కార్తీకపౌర్ణమిరోజున కుటుంబంతో సంతోషంగా ఉండాలి అని కోరుకుంటున్నాను.

# శంషాబాద్ విమానాశ్రయంలో శృంగేరి పీఠాధిపతులకు ఘన వీడ్కోలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

"ధర్మ విజయ యాత్ర"లో ముగించుకొని ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణమైన జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామివారికి శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు ఆది కార్తీక్ ఘనంగా వీడ్కోలు అందించారు ఇచట అధికారులు నాయకులు అతిథులు తదితరులు పాల్గొన్నారు



# మేము మనుషులమే మమ్మల్ని గుర్తించండి మహా ప్రభో!

విమాడుగుల/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి జిల్లా వి మాడుగుల,శంకరం పంచాయతీలోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన తాడి వలస. గోప్పూరు.రాయి పాలెం. రాజం పేట. వెలగలపాడు. కోత్తవలస. మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస తాడివలస మామిడి పాలెం. గెడ్డల పై బ్రిడ్జిలను.నిర్మించి మమ్ములను మనుషులుగా గుర్తించి రోడ్లు సౌకర్యం కల్పించండి! మహప్రభో అంటు గిరిజనులు వేడుకున్నారు మూడు గెడ్డలపై బ్రిడ్జిలను నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేశారు మొంథా తుపాను వల్ల మొత్తం రహదార్లు పూర్తిగా కోట్టుకు పోయాయని గెడ్డలు తగ్గక పోవడంతో తాడు సహాయం తో ప్రాణాలు అరి చేయతులో పెట్టుకుని గెడ్డలు దాటు తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మంగళవారం పేర్కొన్నారు, అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9,30 తోమ్మిది కోట్ల ముప్పైలక్షల రూపాయలతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు,నమ్మ బలికి కోంత మేరకు పనులు చేసిన ఎన్నికల అయ్యి సంవత్సంన్నర అయిన కనీసం పట్టించుకో లెదన్నారు ఈ ప్రభుత్వం.వచ్చిన తరువాత మరల పాత పనులను రద్దు చేసి . ఉపాధి హామీ, నాబార్డు నిదులతో కోత్తగా 11 కోట్లు రూపాయలతో.ఇస్టు మేట్ వేసి కూటమి ప్రభుత్వనికి ప్రతి పాదనులు పంపించి నట్లు అధికారులు చేబుతున్నారని తెలిపారు కోంద నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఉడిందని గత ప్రభుత్వాన్ని,కాదని కూటమి ప్రభుత్వం కు ఓటు వేస్తే గిరిజన ప్రజలు సమస్యలు గాలికి వదిలే సారని తెలిపారు వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిని స్త్రీలును బాలింతలను డోలిలు కట్టి మోసుకు వెళ్ళవలసి వస్తుందని తెలిపారు చిన్న పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసు పత్రికి వెల్లాలాన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,గోట్టివాడ నుండి కోత్త వలస వెలగల పాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయి పాలెం రాజం పేట మీదుగా క్రిష్ణంపాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజన ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు ఎక్కడ పది ఇల్లులు ఉంటే గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామ్న ఉప ముఖ్యమంత్రి పవన్. కల్యాణ్ వాగ్దానం నెర వేర లెదన్నారు గత సంవత్సరం,కోత్త వలస గెడ్డ దాట లెక 108 గెడ్డ దాట లేక అక్కడి అక్కడె గిరిజన యువకుడు చని పోయారని తెలిపారు తాడి వలస గెడ్డ దాటలేక గర్భిని స్త్రీగెడ్డ లోనె ప్రశ వించిందని తెలిపారు,వర్ష కాలం వస్తే గెడ్డలు దాట లెక రోడ్లు సౌకర్యాలు లేక 108 104 వంటి సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు 79 ఎళ్ళు స్వతంత్రంలో తరాలు మారినా,



తాతలు మారినా గిరిజనులు బ్రతుకులు మారడం లెదన్నారు, అడవిలో జంతవులకు,ఉన్న విలువవైన, గిరిజనులకు, లేదన్నారు,వెంటనే ఈ గ్రామాలకు రోడ్లు బ్రిడ్జిలు సౌకర్యం కల్పించాలని గిరిజనులను మనషులగా చూడాలని వెంకన్న డిమాండ్ చేసారు

## చెత్త తొలగించి దుర్గంధం నుండి కాపాడండి

రావికమతం/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి జిల్లా రావికమతం మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ వద్ద చెత్తని తొలిగించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు, కెవిపిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిహెచ్ సూరిబాబు డిమాండ్ చేశారు. గత నెల 24 న గుడివాడ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 334లో రావికమతం తాసిల్దార్. మండల అభివృద్ధి అధికారి ప్రజా ప్రతినిధులు స్థలాన్ని పరిశీల చేశారు. నేటికీ 11 రోజులవుతున్న. నేటికీ అంబేద్కర్ కాలనీ వద్దన్న చెత్త నేటికీ తొలగించలేదు. తక్షణమే చెత్త తొలగించకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద. దళిత సంఘాలు కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత సంఘాలు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.తుఫాన్ కారణంగా చెత్త కుళ్ళిపోయి దుర్వాసన రావడంతో కాలనీలోని దళితులు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా అన్యాయనన్నారు. తక్షణమే చెత్త తొలగించాలి డిమాండ్ చేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలి

### జనసేన మండల శాఖ అధ్యక్షుడు జీవీ మూర్తి.

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సంసిద్ధం కావాలని జనసేన మండల శాఖ అధ్యక్షులు జీవీ మూర్తి కోరారు.చీడికాడ మండల పార్టీ కార్యాలయంలో, జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడికాడ మండలంలో జనసేన పార్టీ బలంగా ఉన్న గ్రామాల్లో, జనసేనకు కేటాయించే స్థానాల్లో తప్పనిసరిగా పోటీ చేయాలని నిర్ణయించారు.అలాగే పోటీ చేసే ప్రతి స్థానంలో విజయం సాధించడానికి లక్ష్యంగా కృషి చేయాలని, చీడికాడ మండలం నుంచి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విజయం తో గిఫ్ట్ ఇవ్వాలని మండల పార్టీ నిర్ణయం తీసుకుంది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.వి. మూర్తి,మజ్జి కృష్ణ, సూరిబాబు, గణేష్, శివ, కొండలరావు, విజయ్, రాజు, అచ్చం నాయుడు, రాము, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా వైసిపి నేత అనురాధ జన్మదిన వేడుకలు

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

వైసిపి ఉత్తరాంధ్ర మహిళా సమన్వయకర్త, మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్లి అనురాధ జన్మదిన వేడుకలను అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. చీడికాడ వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడు పరవాడ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చోడవరం (సి డి సి) చైర్మన్ సుంకర శ్రీనివాసరావు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేస్తూ పార్టీ అభివృద్ధితో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ కేతనం ఎగురవేసేలా కృషి చేయాలన్నారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరికి వివరించి విజయవంతం చేసేలా ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వ పాలనలో ఉన్నట్లే ప్రజలు భావిస్తున్నారని ఆ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని పార్టీ బలోపేతం తో పాటు స్థానిక సంస్థలన్నీ కైవసం చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, వైసిపి యూత్ అధ్యక్షుడు సోమినాయుడు, ఎంపీపీ కురచా జయమ్మ, ఈర్లి చైతన్య, మందారపు రమణబాబు, కరగాన శివకుమార్, పరవాడ రామారావు, పరవాడ అప్పారావు, శిరసాల మహేష్, ధర్మిశెట్టి కొండబాబు, చుక్క అప్పలనాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు నూతన గ్రామ దేవత ఆలయం ప్రారంభం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి మండల రావురుపాడులో 50 లక్షలతో వ్యయం తో నూతనంగా గ్రామ దేవత మాతృశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని అంగ రంగ వైభవంగా ప్రారంభోత్సవం జరప నున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 200 సంవత్సరాల నాటి ఆలయం శిథిలావస్థ కు చేరటం తో ఆ ప్రాంగణం లోనే నూతన ఆలయనాన్ని నిర్మించారు. అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 5,6,7 తేది లలో మొదటి రోజు హెూమాలు, రెండవ రోజు అమ్మవారి ఊరేగుంపు, మూడవ రోజు ప్రాణ ప్రతిష్ట అనంతరం. పూజలు జరిపి అనంతర భారీగా అన్నదాన కార్యక్రమన్ని ఏర్పాటు చేశామని, అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కొలిశెట్టి కుటుంబీకులు పుట్టింటి వారని చికట్ల కుటుంభికులు అత్తింటి వారని వీరంతా గ్రామస్థుల సహకారం తో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

## సొంత ఊరికి సేవా కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ సొంత ఊరికి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు .శ్రీ విజయ దుర్గ లారీ అసోసియేషన్స్ యాడ్ పక్కన గల రోడ్డు పరిస్థితి గురించి పలువురు ఆయనకు తెలియపరచగా తన సొంత నిధులు రు 50, వేలు రోడ్డు వేయించారు కూటమి నాయకులు గ్రామస్తులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణని అభినందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జొన్న బాలకృష్ణ మాట్లాడుతూ మన పంగిడి దేచర్ల గ్రామాలని మరింత అభివృద్ధి క్రమంలో నడిపిస్తామని పార్టీ యొక్క విలువల కోసం పనిచేస్తామని ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం ద్వారా హామీ ఇవ్వడం జరిగింది మన గ్రామం తరపు నుంచి ఎటువంటి సమస్య అయినా సరే ఉన్న ఆ సమస్యను పరిష్కరిస్తామని ప్రజలు ఏ సమస్యనైనా ఉంటే మా వద్దకు తీసుకురావాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ నాలుగో వార్డ్ నెంబర్ బొల్లా నాగరాజు ఐటీడీపీ సిరి బొమ్మల నరేష్ చౌటుపల్లి వీర్రాజు కొనకల్ల సత్యనారాయణ ఆతుకూరి నాగేంద్ర వీరమల్ల సత్యనారాయణ కోమటి సూరిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు



## నందవరం ఎస్సై తిమ్మా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

నందవరం, నవంబర్ 4 (నీలగిరి వార్త)

నందవరం మండలం నూతన ఎస్సై తిమ్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జి బాబు మాదిగ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో మాదిగల సమస్యలు గురించి వారి దృష్టికి తీసుకొరావడం జరిగింది.దినికి సంబంధించి చట్ట పరంగా తగిన న్యాయం చేయాలని వారిని కోరడం జరిగింది. అలాగే నందవరం మండల జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప మాట్లాడుతూ నందవరం మండలంలో ఎన్నో సామాజిక సేవలు అనాధ శవాలకు అంత్యక్రియలు చేయడం జరిగిందనీ అదేవిధంగా నందవరం మండలం మరియు గ్రామాలలో ఎస్సీల పట్ల ఏ సమస్య వచ్చినా మీ దృష్టికి తీసుకొని వస్తామని వాటి పై మీరు తగు విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శవాల సత్యానందం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు పరంపోగు వరాలు, పులిచింత గ్రామ అధ్యక్షులు పోతురాజు భాస్కర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులకు నిత్యవసర సరుకులు పంపిణీ ....

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మొంథా తుఫాన్ కారణంగా మత్స్యకారులకు తాడిపూడి గ్రామంలో సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) ఆధ్వర్యంలో మత్స్యకారులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్బంగా . నామ కొండబాబు మాట్లాడుతూ తుఫాను కారణంగా మత్స్యకారుల జీవనోపాధ్యాయమైన వేట నిషేధించడం కారణంగా వారి ఇంటికే పరిమితమయ్యారని జీవనోపాధి కోల్పోయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉందని గ్రామంలో ఉన్న మొత్తం 25 మంది మత్స్యకారులను 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశామనారు.. ఈ కార్యక్రమంలో సిద్దన రాధాకృష్ణ గారు, తిరుమలశెట సత్యనారాయణ , రంగారావు, ప్రసాదు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నవశకం వైపు ఎల్లారెడ్డి అడుగులు: 'సిలికాన్ వ్యాలీ'గా మారుస్తానంటున్న

### ఎమ్మెల్యే మదన్ మోహన్

నీలగిరి వార్త, ఎల్లారెడ్డి ప్రతినిధి.



ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నూతన దృక్పథాన్ని పరిచయం చేస్తూ... ఎల్లారెడ్డి పట్టణాన్ని త్వరలోనే 'సిలికాన్ వ్యాలీ' స్థాయికి చేరుస్తామని శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మదన్ మోహన్ ప్రకటించారు. పట్టణ అభివృద్ధిపై తన ప్రత్యేక దృష్టిని వెల్లడిస్తూ, యువత భవిష్యత్తుకు భరోసా ఇచ్చే కీలక నిర్ణయాన్ని ఆయన వెల్లడించారు.ఐటీ రంగానికి ఎల్లారెడ్డి కొత్త చిరునామాఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, ఎల్లారెడ్డి పట్టణానికి ఐటీ పరిశ్రమలను తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఐటీ కంపెనీల ఏర్పాటుతో:ఉద్యోగ విప్లవం: స్థానిక యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయి.ఆర్థిక బలోపేతం: పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమై, రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతంగా ఎల్లారెడ్డి మారుతుంది.మౌలిక వసతులపై నిరంతర దృష్టిఐటీ కంపెనీల రాకకు అనుకూలమైన వాతావరణం సృష్టించేందుకు వీలుగా, పట్టణంలోని మౌలిక సదుపాయాల మెరుగుదలపై నిరంతర దృష్టి కేంద్రీకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రహదారులు, విద్యుత్, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి కీలక వసతులను ప్రపంచస్థాయికి తీర్చిదిద్దే పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు.ဂ "సాంకేతికతకు భవిష్యత్తు ఉంది. మా యువత రాష్ట్ర రాజధానికో, ఇతర మెట్రో నగరాలకో వెళ్లాల్సిన అవసరం లేదు. నా కల, నా లక్ష్యం ఒక్కటే: అతి త్వరలో ఐటీ ఇండస్ట్రీస్‌ను ఎల్లారెడ్డికి తీసుకొచ్చి, ఈ పట్టణాన్ని తెలంగాణలో మరో 'సిలికాన్ వ్యాలీ'గా తీర్చిదిద్దడం." అని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయం ఎల్లారెడ్డి భవిష్యత్తుపై కొత్త ఆశలు రేకెత్తించింది. ఈ ప్రకటన పట్ల పట్టణ ప్రజలు, విద్యావంతులు, వ్యాపార వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

## రైతుల మేలుకోసమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### ధాన్యం కొనుగోళ్లు,రవాణా, ప్రారంభించిన ఎమ్మెల్యే

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి రైతుల దళారి బారిన పడి నష్టపోకుండా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే ముప్పిడి అన్నారు ఎమ్మెల్యే మంగళవారం తాళ్లపూడి మండలం లోని వేగేశ్వరపురం గ్రామం లో ఖరీఫ్ సీజనులో పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు ప్రారంభించారు. ధాన్యం రవాణా చేసే లారీ కి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బం గా శాసనసభ్యులు మాట్లాడుతూ, రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం తొలిన వెంటనే రైతు అకౌంట్లో డబ్బులు వేస్తూ, ధాన్యం పెట్టె సంచులు కొరత లేకుండా సరఫరా చేస్తూ, గిట్టుబాటు ధర కల్పిస్తూ గత ప్రభుత్వం కంటే మేలైన పద్ధతులను ఎన్డీయే ప్రభుత్వం పాటిస్తోందని అన్నారు. గ్రామానికి వచ్చిన ముప్పిడి కి టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు స్వాగతం పలికారు. వ్యవసాయ శాఖ ఏ.డి.ఏ సీఎచ్.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిణి రుచిత, తహశీల్దార్, లక్ష్మీ లావణ్య సీ.ఎస్.డి.టి దివాకర్, తాళ్లపూడి మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గారావు, తాడిపూడి సొసైటీ అధ్యక్షుడు నామ కొండబాబు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇండిగుల రామకృష్ణ, టీడీపీ నాయకులు కైకర్ల శ్రీనివాస్, నామన పరమేశ్వరరావు, జనసేన నాయకులు తైలం పోసారవు, దేవన సత్తిబాబు, అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షులు జి.వి ప్రసాద్, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, మండలం లోని ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.




# పెద్దిలో మొహిత్ చౌహాన్ పాట

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్టులు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.




# రాజాసాబ్ సంక్రాంతికి రావడం పక్కా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్ట నున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.





# థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు. ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.

# దుల్కర్ సల్మాన్.. కాంత మూవీ

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది.

